APTEL/2023/88044

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 243 | ఎడిటర్ : ఎం. రమేష్ | మంగళవారం, ఆగస్టు 13, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## దేశంలో టాప్ 5 రాష్ట్రాలతో పోటీపడేలా కొత్త పారిశ్రామికాభివృద్ధి విధానం ఉండాలి



పాలసీ రూపకల్పనలో నీతి ఆయోగ్ ఆలోచనలను పరిగణనలోకి తీసుకోవాలి

15శాతం ఓవర్ ఆల్ గ్రోత్ రేట్ సాధన లక్ష్యంగా నూతన పాలసీని తయారు చేయాలి

పరిశ్రమల స్థాపనలో ఎపి కి ఉన్న బ్రాండ్ ఇమేజ్ ను తిరిగి తీసుకురావాలి

100 రోజుల్లోగా పారిశ్రామికాభివృద్ధికి చెందిన ముఖ్య పాలసీలు తీసుకురావాలి

ఈనెల 16న పారిశ్రామిక వేత్తలతో సమావేశం

పారిశ్రామికాభివృద్ధి విధానం 2024-29పై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష

4

**అమరావతి, ఆగష్టు 12 (పీపుల్స్ మోటివేషన్):-**

పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి దేశంలో టాప్-5 రాష్ట్రాలతో పోటీ పడే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన పారిశ్రామికాభివృద్ధి విధానం ఉండాలని, ఆ దిశగా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. నూతన పారిశ్రామిక విధానం రూపకల్పనలో నీతి ఆయోగ్ ఆలోచనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 15 శాతానికి పైగా వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా నూతన పాలసీ ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. త్వరలో అమల్లోకి తేనున్న నూతన పారిశ్రామికాభివృద్ధి విధానం 2024-29పై రూపొందించిన ముసాయిదా విధానాన్ని పరిశ్రమల శాఖ మంత్రి టిజి.భరత్, అధికారులు సోమవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వివరించారు.

## రాహుల్ ప్రమాదకర వ్యక్తి

**సినీ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్**



న్యూఢిల్లీ,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్): 'రాహుల్ గాంధీ చాలా ప్రమాదకరమైన వ్యక్తి. అంటూ..సినీ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. సెబీ ఛైర్‌పర్సన్ మాధవీ పురి బచ్‌పై హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. అతడు ప్రధాని కాలేదనే నిరాశలో దేశ ఆర్థిక పరిస్థితిని అస్థిరపరచడానికి ప్రయత్నిస్తున్నారు. హిండెన్‌బర్గ్ నివేదికను ఆధారంగా చేసుకొని, స్టాక్ మార్కెట్ గురించి అసంతృప్తికర వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజలు ఆయనను ఎప్పటికీ గెలిపించరు. రాహుల్ ఎప్పటికీ ప్రతిపక్షంలోనే ఉండిపోతారు' అంటూ కంగన ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. రాహుల్ వ్యాఖ్యలపై భాజపా నేత రవిశంకర్ ప్రసాద్ మండిపడ్డారు. భారతీయ స్టాక్ మార్కెట్ క్రాష్ అవ్వాలని, ఎకానమీని ధ్వంసం చేయాలని కాంగ్రెస్ కోరుకుంటుందని దుయ్యబట్టారు. కాగా హిండెన్‌బర్గ్ నివేదికపై రాహుల్ గాంధీ స్పందిస్తూ.. 'సెబీ' పవిత్రత దెబ్బతిందని విమర్శించారు. 'ఛైర్‌పర్సన్‌పై వచ్చిన ఆరోపణలతో సెబీ పవిత్రత మసకబారింది. దేశవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులు ప్రస్తుతం ప్రభుత్వానికి మూడు ప్రశ్నలు వేస్తున్నారు. సెబీ ఛైర్‌పర్సన్ మాధవీ పురి ఇంకా ఎందుకు రాజీనామా చేయలేదు? ఒకవేళ ఇన్వెస్టర్లు తాము కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోతే.. ఎవరు జవాబుదారీగా ఉంటారు? ప్రధాని మోదీనా? సెబీ ఛైర్‌పర్సనా? లేదా అదానీనా? ఈ అంశాన్ని సుప్రీంకోర్టు మరోసారి సుమోటోగా పరిశీలిస్తుందా?' అని 'ఎక్స్' వేదికగా ప్రశ్నలు లేవనెత్తారు. దీనివల్ల భారతీయ స్టాక్ మార్కెట్‌లో గణనీయమైన ప్రమాదం పొంచి ఉందనే విషయం ప్రజల దృష్టికి తీసుకురావడం లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడిగా తన బాధ్యత అని పేర్కొన్నారు.

## సుప్రీంలో కవితకు దక్కని ఊరట

మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ

ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ

విచారణ ఆగస్ట్ 20కి వాయిదా వేసిన ధర్మాసనం



6

## మెడికో హంతకులను వదిలేది లేదు

ఎంతటి వారున్నా శిక్షించి తీరుతాం

అవసరమైతే కేసు సిబిఐకి అప్పగిస్తా

కుటుంబ సభ్యులను పరామర్శించిన సిఎం మమత

**కోల్‌కతా,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్):**

పశ్చిమ బెంగాల్ లో జూనియర్ మెడికో మర్డర్ పై ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ స్పందించారు. సోమవారం ఉదయం మృతురాలి ఇంటికెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించిన మమత.. కేసును వారం రోజుల్లో పరిష్కరిస్తామని చెప్పారు. ఆగస్టు 18 నాటికి పోలీసులు దర్యాప్తు పూర్తి చేయకపోతే సీబీఐకి అప్పగిస్తామని తెలిపారు. కేసులో ఎంతమంది నిందితులున్నా..వారందరినీ ఆదివారంలోగా అరెస్ట్ చేస్తామన్నారు. ఈ కేసు విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రతిపక్షాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఆమె పోలీసులకు డెడ్ లైన్ విధించారు. మరో వైపు మెడికో మర్డర్ పై ఆందోళనలు మరింత ఉదృతమవుతున్నాయి. ఖీఉ కర్ హాస్పిటల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సందీప్ ఘోష్ తన పోస్టుకు రిజైన్ చేశారు. అటు దేశ వ్యాప్తంగా పలు రకాల వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రకటించింది. హాస్పిటల్స్ జూనియర్ డాక్టర్ల భద్రతకు కేంద్రం ప్రోటోకాల్ రిలీజ్ చేయాలని ఫోర్డా డిమాండ్ చేసింది. అటు బాధిత కుటంబానికి పరిహారం చెల్లించాలని ఫోర్డా స్పష్టం చేసింది.



## పంద్రాగస్ట్ వేడుకలకు గోల్కొండకోట ముస్తాబు

ఏర్పాట్లను పరిశీలించిన సిఎస్ శాంతికుమారి

15న తొలిసారి జెండా ఎగురేయనున్న సిఎం రేవంత్




6

## బంగ్లాదేశ్‌లో మైనార్టీ హిందువుల రక్షణ

తక్షణ చర్యలు తీసుకోవాలన్న డిప్యూటి సిఎం పవన్

హిందువులు లక్ష్యంగా దాడులు సరికాదంటూ ట్వీట్

6



## భద్రతపై రాద్ధాంతం చేస్తున్న జగన్

సెక్యూరిటీ లేనిదే ప్రజల్లోకి రాలేక పోతున్న మాజీసిఎం

రాజమండ్రి సెంట్రల్ జైలను పరిశీలించిన అనిత

స్నేహ బ్లాక్‌లో చంద్రబాబును ఉంచిన గది పరిశీలన

జైలులో అసౌకర్యాలపై ఉద్వేగానికి గురైన హోంమంత్రి

7




## వ్యవసాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది

ఏలూరులో రైతులకు ధాన్యం బకాయిల చెక్కుల పంపిణీ

రైతులకు రూ.1,674 కోట్ల ధాన్యం బకాయిలు పెట్టిన జగన్

ఇకనుంచి ధన్యాం కొనుగోళ్లు చేసిన 48 గంటల్లో చెల్లింపులు

ఏలూరులో రైతులకు బకాయి చెక్కులు అందచేసిన మంత్రి నాదెండ్ల



7

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ప్రాంతీయ పార్టీలకు సెగ పెడుతున్న మోడీ !

ప్రాంతీయ పార్టీలకు దేశంలో రాజకీయ మనుగడ జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. బిజెపి ముఖ్యంగా మోడీ ద్వయం ఇదే కోరుకుంటోంది. ఈ క్రమంలో దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వారు గట్టిగా నిలదీయలేక పోతున్నారు. దేంలో రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రాంతీయ పార్టీలను కేంద్రం కూడా విశ్వాసంలోకి తీసుకోలేక పోతున్నది. ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో ఎలాంటి సమస్యపైనా చర్చ చేయకుండా మమ అనిపించడమే ఇందుకు నిదర్శనం. జిఎస్టీపై నిర్మలా సీతారామన్ తలబిరుసుగా సమాధానం ఇచ్చినా రాష్ట్రాల్లో గట్టిగా నిరసనలు తెలపలేక పోయారు. ప్రజల సమస్యలను నిలదీయడంలో ఈ పార్టీలు విఫలం అవుతున్నాయి. ఇకపోతే దారికి తెచ్చుకునే క్రమంలో జార్ఖండ్, ఢిల్లీ ముఖ్యమంత్రులకు ఇడి వేధింపులు ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఢిల్లీలో అధికారాన్ని చేజిక్కించు కోవడం కోసం ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను తుదముట్టించ డం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. నిజానికి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బ తీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. ఓ రకంగా కాంగ్రెస్ ముక్త నినాదానికి ప్రయత్నించారు. ఇలా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఉనికిలేకుండా చేయగలి గారు. గుజరాత్, గోవాలో కాంగ్రెస్ ఓట్లను చీల్చారు, తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ ఆప్ బలపడింది. అయినప్పటికీ మోదీ సకల ఆయుధాలు కేజ్రీవాల్‌పై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. ఆప్ జీవన్మరణ సమస్యలో ఉంది. బెయిల్ దొరక్క పోవడంతో ఆయన సుప్రీంను ఆశ్రయించారు. జార్ఖ్ట్ సిఎం సోరేన్ ఎలాగో బెయిల్ దక్కించుకుని మళ్లీ పీఠం ఎక్కారు. అయినా వీరికి తాత్కాలిక ఏరట మాత్రమే దక్కింది. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తనయ కూడా బెయిల్ కోసం నానా తంటాలు పడుతున్నారు. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్ల గొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం అని భావించారు. మొన్నట ఇపార్లమెంట్ ఎన్నికల్లో ఇది కొంత మేర సఫలం అయ్యింది. అందుకే కాంగ్రెస్ ఎక్కువ సీట్లను దక్కించుకోగలిగింది. అదే సమయంలో బిజెపి తన సీట్లను భారీగా కల్పోయింది. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందు వల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. రాజకీయంగా మరింతగా బలపడేం దుకు మోదీ అవినీతి అంశాలన్ని ఒక ప్రయోగంగా ఉపయోగించుకుంటున్నారా అన్నది చర్చనీయాంశ మవుతోంది. 2014లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరుకున్న దశలో నరేంద్రమోదీ ఈ దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయాలని పిలుపు ఇచ్చారు. కాని 10 సంవత్సరాల పాలన తర్వాత కూడా ఆయన దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయలేకపోయారు. సరికదా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయగలిగారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్ లో టిడిపితో జతకట్టడం ద్వారా బిజెపి లబ్ధి పొందింది. తమిళనాడులోని రెండు ప్రాంతీయ పార్టీలూ బీజేపీకి దూరంగా మారాయి. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. తెలంగాణలో మోడీ ఉధృత ప్రచారం చేసినా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అత్తెసరు సీట్లు వచ్చాయి. మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారనే ప్రచారం ఉంది. అందుకు పాలు రాష్ట్రాల్లో నేతలు ఇడి, సిబిఐ కేసుల్లో జైలుకు వెళ్లారు. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను బీజేపీ చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. సమాజ్‌వాది పార్టీని అస్తిత్వం కోసం పోరాడే పరిస్థితిని కల్పించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ తర్వాత బీజేడీ భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్నార్థకమైంది. తాజాగా జార్ఖండ్‌లో కూడా హేమంత్ సోరెన్‌ను సిఎం పదవి వీడేలా చేసింది. అయితే ఆయన చట్టపరంగా పోరాడి బెయిల్ తెచ్చుకోగలిగారు. ఇప్పుడు ఆయన ఇక తన పోరాటం బిజెపిపైనే అని ప్రకటించారు. అయితే ఏ ప్రజల ఆకాంక్షలకోసం ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయో అవి ఆ ఆకాంక్షలను విస్మరించి అధికారాన్ని కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీత అవినీతికి పాల్పడ్డాయి. రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ అనుభవాన్ని అవి విస్మరించాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల స్వయం కృతాపరాధాలే అని చెప్పుకోవాల్సిందే. ఈ పరిస్థితిని అధిగమించి ప్రజారంజక పాలన సాగిస్తేనే ప్రాంతీయ పార్టీలకు మనుగడ ఉండలదు.

# గిరిజన నేతలపై కక్షసాధింపులు

### ఇక పోరాటమే శరణ్యమన్న సోరేన్ !

రాంచీ,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్): జైలునుంచి విడుదలయిన సందర్భంగా తన చేతిపై వేసిన జైలు ముద్రను చూపిస్తూ..ఇటీవల జార్ఖండా సిఎం హేమంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివాసీ, దళిత నేతలపై మోడీ ప్రభుత్వం కక్షగట్టిందన్నారు. ఇక తన పోరాటం దీనికి వ్యతిరేకంగానే సాగుతుందని అన్నారు. దేశంలో దళితులు, గిరిజనులు అధికారానికి దూరంగా ఉండేలా చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయాల్లో నిజాయితీ ఉండాల్సిందే. అవినీతికి పాల్పడే నేతలను దునుమాడాల్సిందే. అందుకు ఎవరు కూడా మినహాయింపు కారాదు. అయితే జార్ఖండ్ సిఎం హేమంత్ సోరేన్‌ను వేటాడి వెంటాడి ఇడి వేధించిన తీరు కళ్లకు కనబడుతున్న వేధింపు చర్యగానే చూడాలి. గిరిజన నేత కావడంతో దిక్కులేని పక్షిలా ఉన్నాడు. అదే ఎన్‌డిఎ గూటికి చేరివుంటే సోరేన్‌కు ఈ కష్టాలు తప్పేవి. తెలుగు రాష్ట్రాల్లో అవినీతి ముఖ్యమంత్రులను మాత్రం ఏమీ చేయలేకపోయారు. ఇక్కడ వీరిని ట్రంప్ కార్డుల్లా వాడుకుంటున్నారు. రేపు ఏ అవసరం వస్తుందో అన్న భయంలో కాపాడుకుంటూ వచ్చారు. అయితే అవినీతి, అహంకారానికి పాల్పడిన కెసిఆర్ కుటుంబంపై రంకెలు వేసిన ప్రధాని మోడీ ఆయనపై ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదు. అందుకే ప్రజలు తీర్పు ఇచ్చి వారిని అధికారానికి దూరం చేశారు. అలాగే ఎపిలో కూడా జగన్ బెయిల్‌పై ఉన్నా పట్టించుకోలేదు. కేసులు ఏవీ ఆయనను ఏమీ చేయడంలేదు. ఇదంతా మోడీ ప్రాపకం వల్లనే అని చెప్పాల్సిన అవసరం లేదు. కానీ జార్ఖండ్‌లో మాత్రం హేమంత్ సోరెన్ ప్రభుత్వం బలైంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి)ని ప్రయోగించి ఏకంగా ముఖ్యమంత్రి నే



అరెస్టు చేయించింది. జార్ఖండ్‌ను తీవ్ర అస్థిరతలోకి నెట్టింది. ఈడీ అధికారుల చర్యల కారణంగా తాను, తన కుటుంబం బాధపడ్డామనీ, తీవ్రమైన మనో వేదనను ఎదుర్కొన్నామనీ, తెలిపారు. ఓ గిరిజన ముఖ్యమంత్రికి ఇంతటి అవమానం జరుగుతుందని అనుకోలేదు. కెసిఆర్, జగన్‌లకు లేని వేధింపులు సోరేన్‌కు మా÷–తరమే ఎందుకని ప్రజలు ఆలోచించాలి. గతంలో అసోం సిఎం హిమంత్ బిశ్వ శర్మ కూడా ఇలాగే ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బిజెపిలో చేరాక అవినీతి కేసులు మాయమయ్యాయి. భూకుంభకోణానికి సంబంధించి విచారించటం కోసం హేమంత్‌కు ఈడీ గతంలో అనేక సార్లు సమన్లు పంపింది. దాదాపు తొమ్మిది సార్లు హేమంత్ ఈడీ సమన్లను విస్మరించారు. నిజానికి కుంభకో ణాలకు, అవినీతికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా శిఓకు గురి కావాల్సిందే. కానీ జార్ఖండ్ మాత్రమే టార్గెట్ కావడం...కేవలం ఎన్‌డిఎ గుప్పిట లేకపోవడమే. తెలుగు రాష్ట్రాలకు ఓ న్యాయం జార్ఖండ్‌కు మరో న్యాయం సరికాదు. అసలు రాస్ట్రాల్లో జరుగుతున్న అవినీతిపై చర్యలు తీసుకోవాల్సిందే. అప్పులకుప్పగా చేసి, దివాళా తీయించిన తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్ విషయంలో మోడీ ప్రేమ చూపడం సరికాదు. ఢిల్లీ మద్యం స్కామ్‌లో ఉన్న వారినెవరినీ వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలో జరిగిన ఎన్నికల సభల్లో ప్రకటించారు. లిక్కర్ స్కాంలో ఫోన్లు మార్చి డబ్బు తీసుకున్న బీఆర్ఎస్ నేతలు కూడా జైలుకు వెళ్లే సమయం తప్పకుండా వస్తుందని హెచ్చరించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. ఈ దేశంలో ఎవరైనా నేరం చేస్తే శిక్ష పడేలా చేసే హక్కు న్యాయస్థానాలకే కాని ప్రభుత్వాలకు ఉండదు. ఢిల్లీ మద్యం స్కామ్ ఇప్పటికే సుప్రీంకోర్టు విచారణలో ఉన్నది. మనీలాండరింగ్ చట్టాన్ని నిర్విచక్షణగా అమలు చేయడం పట్ల సుప్రీంకోర్టు ఇప్పటికే అనేక అభ్యంతరాలను వ్యక్తం చేసింది. అయినప్పటికీ ప్రధానమంత్రి స్వయంగా తాను రాజకీయ ప్రత్యర్థులను శిక్షిస్తానని బహిరంగ సభల్లో ప్రకటించారు. హేమంత్ సోరెన్ చివరకు న్యాయ పోరాటం ద్వారా బెయిల్ తెచ్చుకున్నారు. జగన్, కెసిఆర్‌లతో పోలిస్తే హేమంత్ చేసిన నేరాలు పెద్దవేమీ కాదు. కఇదంతా కేవలం రాజకీయ దుర్బుద్ధితో చేసిందని హేమంత్ తాజాగా ఆరోపించారు. దీనిని రాజకీయంగానే పోరాడుతామని అన్నారు.

# హిండెన్‌బర్గ్ రీసెర్చ్ తాజా ఆరోపణలు

### ఆదానీ గ్రూప్ స్టక్స్‌కు భారీ కుదుపులు

**న్యూఢిల్లీ,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్):**

అమెరికా షార్ట్ సెల్లర్ సంస్థ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ తాజా ఆరోపణలు మరోసారి అదానీ గ్రూప్‌స్టాక్స్‌ను కుదిపేశాయి. ఈసారి అదానీ గ్రూప్ సంస్థలను నేరుగా లక్ష్యంగా చేసుకోనప్పటికీ.. గతంలో చేసిన ఆరోపణలకు కొనసాగింపుగా ఈసారి సెబీ చీఫ్‌ను ఈ వ్యవహారంలోకి లాగడం గమనార్హం. దీంతో అదానీ గ్రూప్ స్టాక్స్‌పై మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తుండడంతో ఆ గ్రూప్



కంపెనీల షేర్లన్నీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. అదానీ గ్రూప్‌నకు చెందిన అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ ఈ ఉదయం బీఎస్‌ఈలో ఏకంగా 17 శాతం మేర నష్టపోయింది. అదానీ టోటల్ గ్యాస్ 13.39 శాతం, ఎన్డీటీవీ 11 శాతం, అదానీ పవర్ 10.94 శాతం చొప్పున నష్టపోయాయి. అదానీ గ్రీన్ ఎనర్జీ 6.96 శాతం, అదానీ విల్మర్ 6.49 శాతం, అదానీ ఎంటర్ ప్రైజెస్ 5.43 శాతం, అదానీ పోర్ట్స్ 4.95 శాతం, అంబుజా సిమెంట్స్ 2.53 శాతం, ఏసీసీ 2.42 శాతం చొప్పున నష్టపోయాయి. అయితే, తర్వాత కాస్త కోలుకున్నాయి. గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీ నియంత్రణలోని కొన్ని బెర్ముడా, మారిషస్ ఫండ్‌లలో సెబీ చీఫ్ మాధబి పురి, ఆమె భర్త ధావల్ బచ్‌లు 2015లో పెట్టుబడులు పెట్టారు. ఈ దంపతుల వాటాల నికర విలువ 10 మిలియన్ డాలర్ల (సుమారు రూ.83 కోట్ల) వరకు ఉండొచ్చని హిండెన్‌బర్గ్ ఆరోపించింది. 2017లో సెబీ పూర్తికాలపు సభ్యురాలిగా మాధబి నియమితులయ్యారు. 2022 మార్చిలో సెబీ ఛైర్‌పర్సన్‌గా పదోన్నతి పొందారు. తమకు వాటాలున్న విదేశీ సంస్థలు కనుకే, అదానీ గ్రూప్‌పై సెబీ విచారణ తూతూమంత్రంగా జరిగేలా చేశారన్నది హిండెన్‌బర్గ్ తాజా ఆరోపణ. దీన్ని సెబీ చీఫ్‌తో పాటు అదానీ గ్రూప్ కూడా ఖండించింది. అయితే తమ ఆరోపణలను ఖండిస్తూ సెబీ చీఫ్ మాధబి బచ్ చేసిన ప్రకటన మరిన్ని సంక్లిష్ట ప్రశ్నలు లేవనెత్తుతోందని అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ పేర్కొంది. సెబీ చీఫ్ స్పందనపై ఆ సంస్థ ఆదివారం రాత్రి మరోసారి సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందించింది. మాధబి స్పందనలో ఆమెకు బెర్మడా/మారిషస్ ఫండ్లు ఉన్నాయన్న విషయాన్ని ధ్రువీకరిస్తున్నాయని పేర్కొంది. దీంతోపాటు ఆ ఫండ్స్‌ను ఆమె భర్త ధావల్ చిన్ననాటి మిత్రుడు నడుపుతున్న విషయం కూడా తేలిందని పేర్కొంది. ప్రస్తుతం అతడు అదానీ గ్రూపులో డైరెక్టర్‌గా చేస్తున్నారని వెల్లడించింది. అదానీ విషయంలో దర్యాప్తు చేసే బాధ్యతను సెబీకి అప్పగించారు. వాటిల్లో బచ్ వ్యక్తిగత పెట్టబడులు, ఇతర స్పాన్సర్ల నిధులు ఉన్నాయని వెల్లడించింది. ఇది విరుద్ధ ప్రయోజనాల అంశం కిందకు వస్తుందని ఆరోపించింది. సెబీలో నియామకంతో ఆమె 2017లో స్థాపించిన కంపెనీలు నిద్రాణమైపోయాయని పేర్కొంది. 2019లో ఆమె భర్త సదరు సంస్థల బాధ్యతను స్వీకరించారని వెల్లడించింది. ఆ కంపెనీ ఇప్పటికీ మాధబి సొంత కంపెనీగా పేర్కొంది. కన్‌స్టలెంగ్ రెవెన్యూను అది సంపాదిస్తోందని తెలిపింది. సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పురి బచ్‌పై అమెరికా షార్ట్‌సెల్లర్ సంస్థ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంచలన ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువలు కృత్రిమంగా పెంచేందుకు వినియోగించిన మారిషస్ ఫండ్‌లలో మాధబి పురి, ఆమె భర్తకు వాటాలు ఉన్నాయని హిండెన్‌బర్గ్ తాజాగా ఆరోపించింది. అదానీకి చెందిన మారిషస్, ఆఫ్‌షోర్ షెల్ సంస్థల వివరాలను తెలుసుకోవడంలో సెబీ ఆసక్తి చూపకపోవడం తమను ఆశ్చర్యపరిచిందని పేర్కొంది. ఈ ఆరోపణలను సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పురి బచ్ తోసిపుచ్చారు. హిండెన్‌బర్గ్ ఆరోపణలను ఖండిస్తూ మాధబి, ఆమె భర్త ధావల్ బచ్ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. హిండెన్‌బర్గ్ ఆరోపణలు ఆధారరహితమని, ఎటువంటి నిజాలు లేవన్నారు. 'మా జీవితం, ఆర్థిక అంశాలు తెరిచిన పుస్తకం. అదానీ గ్రూప్‌పై సెబీ విచారణ జరిపాక, హిండెన్‌బర్గ్‌కు షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఇందుకు ప్రతిస్పందనగా మా వ్యక్తిత్వ హననానికి ఆ సంస్థ పాల్పడటం చాలా దురదృష్టకరం' అని అన్నారు. మరోవైపు హిండెన్‌బర్గ్ ఆరోపణలు అర్థరహితమని కొట్టిపారేశారు. బచ్‌తో ఎటువంటి వాణిజ్య సంబంధాలు తమకు లేవని అదానీ గ్రూప్ స్పష్టంచేసింది.

# షేక్ హసీనాకు ఆశ్రయం సరైనదే

### కేంద్ర నిర్ణయాన్ని సమర్థించిన శశిథరూర్



**న్యూఢిల్లీ,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్):**

బంగ్లాదేశ్‌లో హింసాత్మక నిరసనల నేపథ్యంలో ప్రధానమంత్రి పదవికి షేక్ హసీనా రాజీనామా చేసి.. పారిపోయి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందుతుండడంపై కాంగ్రెస్ సీనియర్, ఎంపీ శశిథరూర్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. షేక్ హసీనాకు ఆశ్రయం ఇచ్చిన కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశంసించారు. ' మనం షేక్ హసీనాకు సాయం చేయకపోతే అది భారతదేశానికే అవమానం అయ్యేది. స్నేహితుడితో మనం చెడుగా ప్రవర్తిస్తే ఎవరూ మనకు మిత్రులు కావాలని కోరుకోరు. షేక్ హసీనా భారతదేశానికి స్నేహితురాలు. భారత్ ఆమెకు సన్నిహితురాలు. స్నేహితుడు ఇబ్బందుల్లో ఉన్నాడంటే సాయం చేయడానికి ఒకటికి రెండు సార్లు ఆలోచించకూడదు. భారత ప్రభుత్వం చేసిన పనిని నేను ఒక భారతీయుడిగా అభినందిస్తున్నాను. ఆమెకు భద్రత కల్పించి ఇక్కడికి తీసుకురావడానికి, ఇచ్చాక భద్రత కల్పిస్తూ భారత్ సరైన పని చేసింది‘ అని శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఇక పొరుగు దేశంలో అధికార మార్పిడి భారత్‌కు ఏమాత్రం ఆందోళన కలిగించబోదని ఆయన అన్నారు. ఈ మేరకు ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లోని పరిణామాలు భారత్‌తో ఆ దేశ సంబంధాలను ఏవిధంగా ప్రభావితం చేస్తాయని ప్రశ్నించగా.. బంగ్లాదేశ్‌తో భారత్‌కు సహజ సిద్ధమైన స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని అన్నారు. బంగ్లాదేశ్ ప్రజల శ్రేయస్సు భారత్ తొలి లక్ష్యం అని అన్నారు. ప్రాధాన్యత పరంగా చూస్తే దేశం రెండవ స్థానంలో, ఏ రాజకీయ వ్యక్తి అయినా మూడవ స్థానంలో ఉంటారని చెప్పారు. ‘మనం ఎలప్పుడూ బంగ్లాదేశ్ ప్రజలతో ఉన్నాం. 1971 యుద్ధం సమయంలో వారితోనే ఉన్నాం. బంగ్లాదేశ్ ప్రజలు కష్ట, సుఖాల్లోనూ వారి వెంటే ఉన్నాం. అక్కడ ఏ ప్రభుత్వం ఉన్నా భారత్‌తో స్నేహపూర్వకంగానే ఉన్నారు. భారత్ కూడా ఆ సంబంధాన్ని మరింతగా దృఢంగా కొనసాగించింది. రాబోయే కాలంలో ఇరు దేశాల మధ్య బంధంలో ఎలాంటి తగ్గుదల ఉండకూదు‘ అని శిశిథరూర్ అభిలాషించారు. ముహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లాదేశ్‌లో ఏర్పడిన మధ్యంతర ప్రభుత్వం విషయంలో భారత్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శశిథరూర్ వ్యాఖ్యానించారు. వ్యక్తిగతంగా మహమ్మద్ యూనస్ తనకు తెలుసునని, అతను అత్యంత గౌరవనీయమైన వ్యక్తి అని మెచ్చుకున్నారు. జమాతే ఇస్లామీ లేదా పాకిస్తానీ ఐఎస్ఐ కంటే.. అమెరికాకే ఎక్కువ దగ్గరగా ఉన్నారని భావిస్తున్నట్టు చెప్పారు. ఇక బంగ్లాదేశ్‌లో బలమైన ఉనికి ఉన్న చైనీయులు ఈ పరిణామంతో మరింత విస్తరించడానికి ఒక అవకాశంగా భావించవచ్చునని విశ్లేషించారు. ఇక మధ్యంతర ప్రభుత్వ కూర్పు ఎలాంటి ఆందోళనలు లేవని అన్నారు. దేశం శాంతి, మైనారిటీల రక్షణ కోసం తాత్కాలిక ప్రభుత్వ అధినేత చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం । ఆగస్టు । 13 । 2024



# సప్త నదుల సంగమేశ్వర ఆలయం విశిష్టత








**నంద్యాల, ఆగస్టు 12 (పీపుల్స్ మోటివేషన్):-**

ఏడునదులు కలిసే ప్రదేశం. ఏడాదిలో 8 నెలలపాటు నీటిలో ఉండి కేవలం 4 నెలలు భక్తులకు దర్శనభాగ్యం కలిగించే ఆలయం 4 వేలసంవత్సరాల చరిత్ర ఉన్న పవిత్రస్థలం. ఎందరో మునుల తపస్సుకు ఆశ్రయమిచ్చిన ప్రాంతం. అదే నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలంలోని సంగమేశ్వరం. జిల్లాలోని ఆత్మకూరు పట్టణానికి సుమారు 35 కిలోమీటర్ల దూరంలో కృష్ణా నదిలో సంగమేశ్వర ఆలయం ఉంది. సప్తనదీ సంగమంగా పిలువబడే ప్రాంతంలో ఉన్న ఈ ఆలయం ... నివృత్తి శ్రీ లలితా సంగమేశ్వరాలయంగా ప్రసిద్ధికెక్కింది. పూర్వం ఈ ప్రాంతంలో దక్షయజ్ఞం జరిగిందని, ఆ సమయంలో దక్షుడు తన భార్యను అవమానించడంతో... ఆమె యజ్ఞ వాటికలో పడి మరణించిందని స్థల పురాణం చెబుతోంది. సతీదేవి శరీర నివృత్తి జరిగిన ప్రాంతం కాబట్టి నివృత్తి సంగమేశ్వరాలయంగా ప్రసిద్ధి కెక్కింది. పాండవుల వనవాసం సమయంలో ధర్మరాజు ఇక్కడ వేప మొద్దు ను శివలింగంగా భావించి శివలింగాన్ని ప్రతిష్ఠించాలని నిర్ణయించాడు. ఆయన ఆదేశంతో శివలింగం తీసుకురావడానికి కాశీకి వెళ్లిన భీముడు .. ప్రతిష్ఠ సమయానికి రాలేదు. రుషుల సూచన మేరకు వేపమొద్దుని శివలింగంగా మలిచి ప్రతిష్ఠించి పూజలు చేశాడు ధర్మరాజు. దీంతో, ఆగ్రహం చెందిన భీముడు తాను తెచ్చిన శివలింగాన్ని నదిలో విసిరేశాడు. భీముడిని శాంతింప జేయడానికి అతను తెచ్చిన శివలింగాన్ని నదీ తీరంలోనే ప్రతిష్ఠించి, భీమలింగంగా దానికి పేరు పెట్టాడు. భక్తులు భీమేశ్వరున్ని దర్శించుకున్న తర్వాతే సంగమేశ్వరున్ని దర్శించుకోవాలని సూచించినట్లు స్థల పురాణం చెప్తోంది. ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన ఆలయం క్రమంగా శిథిలమై పోయింది. ప్రస్తుతం కనిపిస్తున్న ఆలయాన్ని సుమారు రెండు వందల సంవత్సరాల క్రితం స్థానిక ప్రజలు నిర్మించారు. సుమారు లక్షా ఇరవై వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆలయంతో పాటు, చుట్టూ ప్రాకారం నిర్మించినట్లు శిథిలాలను చూస్తే అర్థమవుతుంది. ఈ ప్రాకారానికి ఉత్తరాన గోపురద్వారం, పశ్చిమ దక్షిణ ద్వారాలపై మండపాలు నిర్మింపబడి ఉండేవని చరిత్ర చెబుతోంది. కానీ, ప్రస్తుతం అవేమీ కనిపించవు. ప్రస్తుతం కనిపించే ప్రధాన ఆలయం అత్యంత సాదాసీదాగా ఉంటుంది. ముఖమండపం పూర్తిగా శిథిలమై పోగా... అంతరాలయం, గర్భాలయాలు మాత్రమే దర్శనమిస్తున్నాయి. గర్భాలయంలో వేప దారు సంగమేశ్వరుడు పూజలందుకుంటున్నాడు. శివుడి వెనుక వైపున ఎడమ భాగంలో శ్రీలలితాదేవి, కుడి వైపున వినాయకుడు దర్శనమిస్తారు. అంతకు ముందు వారిద్దరికీ వేరు వేరు ఆలయాలు ఉండేవి. అయితే, అవి శిథిలమై పోవడంతో లలితాదేవి, గణపతులను గర్భాలయంలో ప్రతిష్ఠించారు. అన్ని ఆలయాల్లోలాగా ఈ క్షేత్రంలో నిత్య పూజలు జరుగవు. ఈ ఆలయం ఎక్కువ రోజులు శ్రీశైలం జలాశయం నీటిలో మునిగివుండడమే కారణం. మరో విషయం వేల సంవత్సరాల క్రితం సంగమేశ్వరాలయంలో ప్రతిష్ఠించిన వేపలింగం ఇప్పటికీ చెక్కుచెదరకపోవడం ఒకింత ఆశ్చర్యం కలిగించక మానదు. ఆలయం ప్రాంగణంలోని అనేక ఉపాలయాల్లో దేవతా మూర్తులు పూజలందుకునే వారు. ఆ ఆలయాలన్నీ శిథిలమవడంతో కర్నూలు జిల్లాలోని అనేక ఆలయాలకు వాటిని తరలించారు. వాటితో పాటు పల్లవ సాంప్రదాయంలో నిర్మితమైన రథం కూడా ఉండేది. దాన్ని పురాతత్వ శాఖ వారు జగన్నాథ గుట్టకు తరలించారు. ఈ ఆలయం మొదట నది ఒడ్డున ఉండేది. శ్రీశైలం డ్యామ్ నిర్మాణం తరువాత సంగమేశ్వరాలయం 23 ఏళ్లపాటు నీటిలోనే మునిగిపోయింది. అసలు ఇక్కడ ఆలయం ఉందనే విషయాన్ని కూడా జనం మర్చిపోయారు. 2003 తరువాత శ్రీశైలం డ్యామ్ నీటిమట్టం పడిపోయిన కాలంలో మాత్రమే ఆలయం నీటి నుంచి బయటపడుతుంది . అప్పటి నుంచి తిరిగి ఆలయంలో పూజలు ప్రారంభమయ్యాయి. ప్రపంచంలో 7 నదులు ఒకేచోట కలిసే ఏకైక ప్రదేశం సంగమేశ్వరం. నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలంలో తుంగ, భద్ర, క్రిష్ణ, వేణి, భీమ, మలాపహరిణి, భవనాసి నదులు కలిసే ప్రదేశాన్నే సంగమేశ్వరం అంటున్నారు. ఈ నదుల్లో భవనాసి నది మాత్రమే పురుషుడి పేరున్న నది, మిగిలినవన్నీ స్త్రీ పేర్లున్న నదులే. భవనాసి తూర్పు నుంచి పశ్చిమానికి ప్రవహిస్తే మిగిలిన నదులన్నీ పశ్చిమం నుంచి తూర్పుకు వెళ్తాయి. ఈ నదులన్నీ కలసి కృష్ణానదిగా జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తిపీఠం శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని, నాగార్జున సాగర్, పులిచింతల ప్రాజెక్టుల గుండా అమరావతి క్షేత్రం, విజయవాడ కనక దుర్గమ్మ చెంతకు చేరి, ప్రకాశం బ్యారేజ్ దాటి అంసలదీవి దాటుకొని బంగాళాఖాతం సముద్రంలో కలుస్తోంది. కర్నూలు, నంద్యాల నుంచి 90 కిలోమీటర్లు, నందికోట్కూరు నుంచి 20 కిలోమీటర్ల దూరంలో వున్న ఈ క్షేత్రానికి వివిధ మార్గాల ద్వారా చేరవచ్చు. నందికోట్కూరుకు 16 కిలోమీటర్ల దూరంలో వున్న 'మచ్చుమర్రి' గ్రామానికి బస్సుల ద్వారా చేరుకుని , అక్కడినుంచి 6 కిలోమీటర్ల దూరంలో వున్న సంగమేశ్వరానికి ఆటోలు, జీపులలో వెళ్ళవచ్చు. నంద్యాల జిల్లా ఆత్మకూరు నుంచి కపిలేశ్వరము, సంగమేశ్వరం కు బస్సులో చేరుకోవచ్చు, ఈ క్షేత్రానికి ఆటోలు, జీపులలో చేరవచ్చు. స్వంతవాహనాల్లో వెళ్ళేవారు ఏ దారిలోనైనా సరాసరి ఆలయం వరకు వెళ్లవచ్చు. మహాశివరాత్రి నాటికి ఈ క్షేత్రం బయటపడితే క్షేత్రానికి వివిధ ప్రాంతాలనుంచి ఆర్.టి.సి.ప్రత్యేక బస్సులను నడుపుతారు.తెలంగాణ ప్రజలు మహబూబ్ నగర్ నుంచి సోమశిల వరకు బస్సులో ప్రయాణించి అక్కడి నుంచి బోటు ద్వారా సంగమేశ్వరం చేరుకోవచ్చు.

యం. వి. రమణారెడ్డి
సీనియర్ జర్నలిస్ట్
నంద్యాల, సెల్.9985281501.

## ఆళ్లగడ్డ నూతన తహసీల్దార్‌ను కలిసిన టీడీపీ నాయకులు

- రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ వినతి



**ఆళ్లగడ్డ, ఆగస్టు 12 (పీపుల్స్ మోటివేషన్) :-**

కర్నూల్ జిల్లా ఉమ్మడి టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవ రాయుడు, అహోబిలం టిడిపి నాయకులు ఎస్.ఎల్. రమణ, వీరభద్రుడు ఇతరులు తదితరులు నూతన తహసిల్దార్ రత్న కుమారి ని కలిసి శాలువా, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించారు. పార్టీలకు అతీతంగా సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## అహోబిలం పారువేట ఉత్సవాలకు యునెస్కో గుర్తింపు సహకరించండి

నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**డిల్లీ, ఆగస్టు 12 (పీపుల్స్ మోటివేషన్):-**



ఆళ్లగడ్డ నియోజకవర్గం పరిధిలోని నల్లమల అరణ్యం లో స్వయంభువుగా వెలసి నిత్యపూజలు అందుకుంటున్న అహోబిలం పారువేట ఉత్సవాలకు కేంద్ర ప్రభుత్వం యునెస్కో గుర్తింపుకు సహకరించంచాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బైరెడ్డి శబరి కోరారు. సోమవారం ఢిల్లీలో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌కు నంద్యాల బైరెడ్డి శబరి అహోబిలం పారువేట ఉత్సవాలకు యునెస్కో గుర్తింపుకు నామినేట్ చేయాలని ఉత్తరం వ్రాశారు. ప్రతి ఏటా జరిగే అహోబిలం బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వార్ల కళ్యానోత్సవంకు అహోబిలేసుడే భక్తుల వద్దకు వచ్చి ఆహ్వానించడం ఇక్కడ విశేషం. పారువేట ఉత్సవాలల్లో భాగంగా స్వామి వారే ఆళ్లగడ్డ, రుద్రవరం, ఉయ్యాలవాడ మండలాలలోని 33 గ్రామాలకు, 45 రోజుల పాటు తరలివచ్చి భక్తులను తన కళ్యాణంకు ఆహ్వానించడం అద్భుత ఘట్టం. ఈ మహోత్తర కార్యక్రమం మరింత శోభిల్లేందుకు నంద్యాల బైరెడ్డి శబరి యునెస్కో గుర్తింపుకు నామినేట్ చేయమని కోరుతూ కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను, భారత ప్రభుత్వంకు లేఖ రాయడం పట్ల అహోబిలం నరసింహ స్వామి భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## స్కూల్ పైకప్పు కూలి గాయపడిన విద్యార్థులకు మెరుగైన చికిత్స చేయించాలి

నంద్యాల ఎంపీ డాక్టర్. బైరెడ్డి శబరి

**నంద్యాల, ఆగస్టు 12 (పీపుల్స్ మోటివేషన్):-**



నంద్యాల పట్టణంలోని సంజీవ నగర్ శాంతినికేతన్ సంకల్ప స్కూల్ నందు సోమవారం స్కూల్ పైకప్పు కూలిపడి 7 వ తరగతి 15 మంది విద్యార్థులకు గాయాలు కావడం బాధాకరమని తక్షణమే గాయపడిన విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్. బైరెడ్డి శబరి కోరారు. గాయపడిన విద్యార్థినులు, వారి తల్లిదండ్రుల ఆందోళనను స్కూల్ యాజమాన్యం గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆమె కోరారు. నంద్యాల జిల్లా కేంద్రంలో విద్యార్థులకు ఇలా జరగడం ఎంతో బాధాకరమని, గాయపడిన విద్యార్థులందరికి అండగా ఉంటామని వారి తల్లితండ్రులకు ఎంపీ బైరెడ్డి శబరి భరోసా ఇచ్చారు.

## జమ్మలమడుగు రోడ్డులో.. చిరుత సంచారం

జమ్మలమడుగు : జమ్మలమడుగు-ముద్దనూరు రహదారిలో చిరుత కనిపించినట్లు సోమవారం ఈ విషయాన్ని ఆ కొండ ప్రాంతంలో ఉన్న గొర్రెల కాపరులకు తెలియజేశారు. వివరాల్లోకి వెళితే. ముద్దనూరు పట్టణంలోని వ్యర్థాలను ముద్దనూరు-జమ్మలమడుగు ప్రధాన రహదారిలో వేస్తున్నారు. ఈ వ్యర్థాల వద్దకు పందులు, కుక్కలు ఎక్కువ సంచరిస్తూ ఉండేవి. ఇందులో భాగంగా ఆ కుక్కలు, పందుల కోసం చిరుత సంచరించినట్లు గొర్రెల కాపరులు తెలిపారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# దేశంలో టాప్ 5 రాష్ట్రాలతో పోటీపడేలా కొత్త పారిశ్రామికాభివృద్ధి విధానం ఉండాలి

**పాలసీ రూపకల్పనలో నీతి ఆయోగ్ ఆలోచనలను పరిగణనలోకి తీసుకోవాలి**

**15శాతం ఓవర్ ఆల్ గ్రోత్ రేట్ సాధన లక్ష్యంగా నూతన పాలసీని తయారు చేయాలి**

**పరిశ్రమల స్థాపనలో ఎపి కి ఉన్న బ్రాండ్ ఇమేజ్ ను తిరిగి తీసుకురావాలి**

**100 రోజుల్లోగా పారిశ్రామికాభివృద్ధికి చెందిన ముఖ్య పాలసీలు తీసుకురావాలి**

**ఈనెల 16న పారిశ్రామిక వేత్తలతో సమావేశం**

**పారిశ్రామికాభివృద్ధి విధానం 2024-29పై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష**

**అమరావతి, ఆగష్టు 12 (పీపుల్స్ మోటివేషన్):-**

పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి దేశంలో టాప్-5 రాష్ట్రాలతో పోటీ పడే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన పారిశ్రామికాభివృద్ధి విధానం ఉండాలని, ఆ దిశగా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. నూతన పారిశ్రామిక విధానం రూపకల్పనలో నీతి ఆయోగ్ ఆలోచనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 15 శాతానికి పైగా వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా నూతన పాలసీ ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. త్వరలో అమల్లోకి తేనున్న నూతన పారిశ్రామికాభివృద్ధి విధానం 2024-29పై రూపొందించిన ముసాయిదా విధానాన్ని పరిశ్రమల శాఖ మంత్రి టిజి.భరత్, అధికారులు సోమవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పరిశ్రమలకు సంబంధించి గతంలో ఎపికి ఉన్న బ్రాండ్ ఇమేజ్ ను తిరిగి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని ఆదేశించారు. 2014-19 కాలంలో ఎపిలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం కల్పించే వివిధ రాయితీలు, మౌలిక సదుపాయాల కల్పన, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి అంశాల్లో దేశంలో మొదటి స్థానంలో ఉండేవారిమని మళ్ళీ అలాంటి పరిస్థితులు కల్పించి పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వంపై ఒక నమ్మకం కలిగే రీతిలో నూతన పారిశ్రామిక విధానం రూపకల్పన చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రస్తుతం 53శాతం రామెటీరియల్ కింద రాష్ట్రం నుండి వెళుతున్నాయని వాటికి ఏవిధంగా వాల్యూ ఎడిషన్ ఇవ్వాలో చూడాలని అన్నారు. పిపిపి, పి-4 విధానాలను నూతన విధానంలో పొందుపర్చాలని చెప్పారు. పరిశ్రమలు ఏర్పాటుకు అవసమరైన అనుమతులు వేగవంతంగా ఇవ్వగలిగితే పరిశ్రమలు త్వరగా ఏర్పాటు అవుతాయని సీయం అన్నారు. దేశంలో ఏరాష్ట్రానికి లేని రీతిలో 10 ఓడరేవులు,10 విమానాశ్రయాలు, మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యాలు, లాజిస్టిక్ సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని కావున పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి ఇవి ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయని సీయం చంద్రబాబు పేర్కొన్నారు. అంతేగాక దేశ పశ్చిమ తీరం కంటే తూర్పుతీర ప్రాంతం రోడ్డు, రైలు, విమానయాన మార్గాలతో మెరుగైన రీతిలో అనుసంధానించబడి ఉందని, నదుల అనుసంధానం కూడా పరిశ్రమలు ఏర్పాటు చేయగోరే వారికి అన్ని విధాలా అనుకూలమైన అంశాలని పేర్కొన్నారు. వేగవంతంగా, కాస్ట్ ఎఫెక్టివ్ నెస్ ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో పెద్దఎత్తున పరిశ్రమలు ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. భారతదేశానికి కొత్తగా ఏ పరిశ్రమ వచ్చినా దానిని ఏపికి తీసుకువచ్చే విధంగా మనందరం పనిచేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. గతంలో కర్నాటకకు వెళ్ళి పోయిన హీరో మోటార్స్, తెలంగాణాకు వెళ్ళిపోయిన అపోలో టైర్స్ వంటి సంస్థలను ఎపికి తీసుకువచ్చామని సియం చంద్రబాబు గుర్తు చేశారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఆక్వా, ఆహారశుద్ధి వంటి రంగాల్లో పెద్దఎత్తున పరిశ్రమల స్థాపన జరిగేలా నూతన పారిశ్రామికాభివృద్ధి విధానం రూపకల్పన జరగాలని చెప్పారు. ఈనెల 16న పారిశ్రామక వేత్తలతో సమావేశం కానున్నామని, అదే విధంగా ఈనెల 23న మళ్లీ నూతన పారిశ్రామికాభివృద్ధి విధానంపై మరొకసారి సమావేశమై చర్చిద్దామని సీయం చంద్రబాబు అధికారులకు చెప్పారు. అంతకు ముందు రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడుల శాఖ కార్యదర్శి డా.ఎన.యువరాజ్ ప్రతిపాదిత 2024-29 ఎపి పారిశ్రామికాభివృద్ధి పారిశ్రామిక విధానం ముసాయిదాలో పొందుపర్చిన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సియంకు వివరించారు. ఈసమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టిజి.భరత్, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్, సియం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా, పరిశ్రమల శాఖ కమిషనర్ సిహెచ్.శ్రీధర్, ఏపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్

## హొస్పెట్ టీ.బీ డ్యామ్ ను పరిశీలించిన ఎం.పి బస్తిపాటి నాగరాజు

**కొట్టుకుపోయిన 19వ గేటు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్న ఎం.పి**





**కర్నూలు, ఆగష్టు 12 (పీపుల్స్ మోటివేషన్):-**

వరద ఉధృతికి కొట్టుకుపోయిన హొస్పెట్ లోని తుంగభద్ర డ్యామ్ 19 వ గేటు ను కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు పరిశీలించారు.. తెగిపోయిన 19 వ గేటు చైన్ లింకును సందర్శించి , గేటు ధ్వంసం అవ్వడానికి గల కారణాలను ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం టీ.బీ బోర్డు కార్యాలయంలో కర్ణాటక మంత్రి శివరాజ్ తంగడగి, కొప్పుల ఎం.పి రాజశేఖర్, సిందనూరు, హొస్పెట్ ఎం.ఎల్.ఎలు అంపన్న గౌడా, గోయప్ప , టీ.బీ డ్యామ్ ఎం.డి రాజేష్ అమీన్ లతో సమావేశమైన ఎం.పి 19వ గేటు మరమ్మత్తు ల పై చర్చించారు.. ఈ సందర్భంగా వారు రేపటి నుంచి గేటు మరమ్మతులు ప్రారంభించి రెండు మూడు రోజుల్లో గేటు ను పూర్తిస్థాయిలో నిర్మిస్తామని ఎం.పి కి వివరించారు... అనంతరం ఎం.పి నాగరాజు మాట్లాడుతూ తుంగభద్ర డ్యామ్ 19 వ గేటు ధ్వంసం కావడం దురదృష్టకరమని, గేటు మరమ్మతుల కోసం నిల్వ ఉంచి నీటిని విడుదల చేయడంతో , నీరు వృధా గా పోతుందన్నారు..దీంతో కర్నూలు జిల్లా రైతులకు ఈ ఖరీఫ్ సీజన్ కి నీరు కరువు అవుతుందన్నారు.. త్వరగా గేటు ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు..ఈ కార్యక్రమంలో ఆలూరు, మంత్రాలయం నియోజకవర్గాల టీడీపీ ఇంఛార్జి లు వీరభద్ర గౌడ్, రాఘవేంద్ర రెడ్డిలు పాల్గొన్నారు.

## విద్యార్థిల ప్రాణాలతో చెలగాలాడుతున్న శాంతినికేతన్ యజమాన్యం

**వేలకు వేల ఫీజులు వసూలు చేస్తున్న శాంతినికేతన్ విద్యాసంస్థలు సంకల్ప్ స్కూల్ గుర్తింపు రద్దు చేసేంతవరకు పోరాటాలు కొనసాగిస్తాం**




**నంద్యాల, ఆగష్టు 12 (పీపుల్స్ మోటివేషన్):**

నంద్యాల పట్టణంలో ఉన్న సంకల్పం పాఠశాలలో పిఓపి పాటు ఫ్యాను కూడా ఊడి దాదాపు 15 మంది విద్యార్థులకు రక్త కాయలు ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్ మాట్లాడుతూ శాంతినికేతన్ విద్యాసంస్థలో ఎటువంటి పర్మిషన్ తీసుకోకుండా హాస్టల్ ఎలా నడుపుతున్నారని జిల్లా విద్యాశాఖ అధికారులకు ప్రశ్నించారు . మెరుగైన వైద్యం కోసం స్కూల్ యాజమాన్యం పూర్తిస్థాయిలో బరాయించాలని డిమాండ్ చేశారు శాంతినికేతన్ విద్యాసంస్థలు గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ పై క్రిములు కేసు నమోదు చేసి తక్షణం వారు చేయాలని వారు డిమాండ్ చేశారు స్కూల్ గుర్తింపు రద్దు చేసేంతవరకు ఆర్ ఎస్ యు ఆధ్వర్యంలో దసలవారు అందరూ శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. పిడిఎస్యు, పి ఎస్ ఎఫ్, ఆర్ ఎస్ యు నాయకులు పాల్గొన్నారు

## శివాలయం నూతన విగ్రహ కార్యక్రమంలో పాల్గొన్న రఘువీరా

మడకశిర: శ్రీసత్యసాయి జిల్లా మడకశిర మండలం ఆమిదాలగొంది గ్రామంలో సోమవారం నూతన శివాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరా పాల్గొని నూతన శివాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు రఘువీరా చేయించారు. అనంతరం పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## హంద్రీ-నీవా స్థిరీకరణ పనులు పూర్తి చేసి చివరి ఆయకట్టు దాకా సాగునీరు అందించాలి

**పంట కాలువలు నిర్మించి హంద్రీ-నీవా నీరు అందని మిగులు గ్రామాలకు సాగునీరు ఇవ్వాలి**

**జిల్లాలోని పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య డిమాండ్**




**దేవనకొండ ఆగస్టు 12 (పీపుల్స్ మోటివేషన్) :-**

హంద్రీ-నీవా స్థిరీకరణ పనులు పూర్తి చేసి మండలంలోని 45 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గిడ్డయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి గార్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) దేవనకొండ మండల సమితి సమావేశము మండల సహాయ కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించడం జరిగినది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు కార్యకర్తలు ఉద్యమాలకు సంసిద్ధులై ఉండాలన్నారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్య వైఖరి వలన పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలపై ఆర్థిక పెనుభారం పడిందన్నారు. రీ-సర్వే ద్వారా రైతులకు ఏమాత్రం ఉపయోగపడలేదన్నారు. రీ సర్వేలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. రీ-సర్వే ద్వారా భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న పంట నష్టపరిహారం నిధులను తక్షణమే రైతుల ఖాతాలకు జమ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో ప్రకటించిన హామీ మేరకు రైతుబంధు పథకం కింద పంట పెట్టుబడి సాయం ఇవ్వాలన్నారు. అలాగే మండలంలో విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలపై దృష్టి సారించి పాలకులు మండల సమగ్ర అభివృద్ధి పట్ల ప్రణాళికలు రూపొందించాలన్నారు. మండలంలో ప్రవహిస్తున్న హంద్రీ-నీవా ప్రధాన కాలువ ద్వారా నేటి వరకు సాగునీరు అందని మిగులు గ్రామాలకు సాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. హంద్రీ-నీవా ప్రధాన కాలువకు గుండ్లకుండ దగ్గర చేసి స్లూయిజ్ ఏర్పాటు చేసి గుండ్లకొండ, గుడిమిరల్ల, బంటుపల్లి, చెల్లెలచెలిమల, కోటకొండ మీదుగా మాచాపురం చెరువుకు హంద్రి- నీవా నీరు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. మండలంలో ప్రజా సమస్యల పరిష్కారం పట్ల నిరంతర పోరాటాలకు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరసింహులు, దేవనకొండ పట్టణ సహాయ కార్యదర్శి వి. రాజశేఖర్, నల్లచెలిమల శాఖ కార్యదర్శి బజారి,, గుడిమిరాల్ల శాఖ కార్యదర్శి తుకారం, కోటకొండ శాఖ కార్యదర్శి హరిచంద్ర, పాలకుర్తి శాఖ కార్యదర్శి అశ్వద్ధామ, కరివేముల శాఖ కార్యదర్శి బాలాజీ, ఏపీ రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు కండప్ప, ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బడా సాహెబ్, హమాలీ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు దస్తగిరి, టైలర్ యూనియన్ నాయకులు భాష, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్, ఏఐవైఎఫ్ మండలం కార్యదర్శి రామాంజి, ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు మధు, భాస్కర్, సిపిఐ మండల నాయకులు అబ్బాస్, సుల్తాన్, శ్రీనివాసులు, పెద్ద రంగన్న, లక్ష్మన్న, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ఉమేష్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి జీవితాలతో చలగాటమారుతున్న సంకల్పాంరశాల సీజ్ చేయాలి-పీఎస్ఎఫ్

**శాంతినికేతన్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి తక్షణమే చేయాలి**

**పైకి సోకులతో ఉన్న సంకల్ప స్కూల్ - లోపల మొత్తం లుజే విద్యార్థులకు రక్షణ కరువు**

**సంకల్ప పాఠశాల పైన ఆర్జేడీ విచారణ చెప్పటాలి**

**శాంతినికేతన్ కు తొత్తుగా ఉన్న నంద్యాల జిల్లా డీఈఓ ను సస్పెండ్ చేయ్యాలి**

**ప్రగతిశీల విద్యార్థి సమాఖ్య - పి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మధు కిరణ్ డిమాండ్ చేశారు.**

**నంద్యాల, ఆగష్టు 12 (పీపుల్స్ మోటివేషన్):-**



నంద్యాల పట్టణంలో ఉన్న సంకల్ప పాఠశాలలో ఏడో తరగతిలో పిఓపి మరియు ఫ్యాన్ ఊడి 15 మంది విద్యార్థులకు రక్త గాయాలు కావడం జరిగింది ఈ సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు పిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మధు కిరణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మధు కిరణ్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఉన్న సంకల్ప పాఠశాలలో ఏడో తరగతిలో పిఓపి మరియు ఫ్యాన్ ఊడి 15 మంది విద్యార్థులకు రక్త గాయాలు కావడం జరిగింది. పాఠశాల యొక్క ఫిట్నెస్ మరియు వాటి పరిస్థితిని చూసుకోకుండా ఏ విధంగా నడుపుతున్నారు అని వారు ప్రశ్నించారు. వెంటనే సంకల్ప పాఠశాల యొక్క గుర్తింపు రద్దు చెయ్యాలి.అదేవిదంగా బొమ్మల సత్రంలో ఉన్న శాంతినికేతన్ పాఠశాల ప్రభుత్వ అనుమతి లేకుండా హాస్టల్ ఎలా నడుపుతారని వారు జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలిపారు విద్యార్థి తల్లిదండ్రుల నుంచి అనేక రకాల పేర్ల మీద బుక్స్ ఫీజు యూనిఫామ్ ఫీజు స్పెషల్ ఫీజు అడ్మిషన్ ఫీజు దోచుకుంటున్నారని వారు తెలిపారు కనీసం మౌలిక వసతులు లేకుండా విద్యార్థి తల్లిదండ్రుల నుంచి వేలవేల ఫీజులు వసూలు చేస్తున్నారని వారు తెలిపారు శాంతినికేతర్ విద్యా సంస్థల యాజమాన్ చైర్మన్ సుధాకర్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి తక్షణం అరెస్ట్ చేయాలని వారి డిమాండ్ చేశారు సంకల్పు స్కూల్ సీజ్ చేసేంతవరకు ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు లేనిపక్షంలో పి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమం శ్రీకారం చూస్తామని వారు జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలిపారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation


# ఎయిడ్స్ వ్యాధి కట్టడి ఎలానో మీకు తెలుసా?




**పూర్తి అవగాహనతోనే ఎయిడ్స్ నివారణ.. ఎయిడ్స్ నుండి రక్షణకు క్రమశిక్షణా జీవితమే మార్గం.. జిల్లా కలెక్టర్ డా. జి. సృజన**

**విజయవాడ,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్):**

ఎయిడ్స్ వ్యాధి పట్ల పూర్తి అవగాహన కల్పించి వ్యాధిని నివారించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని క్రమశిక్షణా జీవితమే ఎయిడ్స్ వ్యాధి రక్షణకు ఏకైక మార్గమని, వ్యాధి బారిన పడిన వారి పట్ల వివక్షత చూపకుండా మనోధైర్యాన్ని నింపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన అన్నారు. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సంస్థ వైద్య ఆరోగ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం మొగల్రాజపురం సిద్ధార్థ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన హెచ్ఐవి అండ్ ఎస్‌టిఐ (సెక్స్‌వల్లీ ట్రాన్స్‌మీటెడ్ ఇన్‌ఫెక్షన్స్) అవగాహనలో భాగంగా "మీకు తెలుసా" ఇంటెన్సిఫైడ్ కాంపెయిన్‌ను జిల్లా కలెక్టర్ జి. సృజన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దశల వారిగా నిర్వహించిన ప్రచార కార్యక్రమాల ద్వారా ఎయిడ్స్ మహ్మమారి భూతం అనే భయం పోగొట్టి ప్రజల్లో ధైర్యం కల్పించడం ద్వారా వ్యాధిగ్రస్తుల కేసుల సంఖ్యను దాదాపు 86 శాతం తగ్గించడం జరిగిందన్నారు. ప్రజలలో మరింత అవగాహన కల్పించడం ద్వారానే ఎయిడ్స్ వ్యాధిని పూర్తి స్థాయిలో అరికట్టగలుగుతామన్నారు. గతంలో "పులిరాజుకు ఎయిడ్స్ వస్తుందా?" అనే ఒక్క నినాదం ప్రజలను ఎంతో ఆలోచింప చేయగలిగిందన్నారు. నేటి "మీకు తెలుసా" కాంపెయిన్ ద్వారా ఎయిడ్స్ వ్యాధి ఏవిధంగా వ్యాపిస్తుంది, నివారణ మార్గాలు, వ్యాధి పరీక్షలు నిర్వహించుకోవడం, వైద్య సేవలు పొందడం, కండోమ్ వాడకం, వ్యాధి నివారణ పై చర్చాగోష్టులు నిర్వహించడం, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా ఉండడం, టోల్ ఫ్రీ నెంబర్ 1097 ద్వారా సహకారం పొందడం, వైరల్‌లోడ్ తగ్గించడం వంటి అంశాలను మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక ప్రచార పద్ధతుల ద్వారా ప్రజలకు చేరువ చేసేందుకు చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. వ్యాధి వ్యాప్తిని అరికట్టడంలో ముఖ్యంగా ప్రజలు క్రమశిక్షణ జీవితాన్ని పాటించాల్సిన అవసరం ఉందన్నారు. చెడు వ్యసనాలు, విచ్చలవిడి శృంగారానికి పాల్పడడం వంటి వాటికి దూరంగా ఉండడం ఉత్తమమైన మార్గం అని జిల్లా కలెక్టర్ జి. సృజన అన్నారు. స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సోసైటీ జాయింట్ డైరెక్టర్ డా. కామేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పూర్తి స్థాయిలో నివారించేందుకు "మీకు తెలుసా" ఇంటెన్సిఫైడ్ కాంపెయిన్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వారం ఒక "థీమ్"ను తీసుకుని ఎనిమిది వారాల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వహించేందుకు రూపకల్పన చేయడం జరిగిందన్నారు. 2023-24 సంవత్సరంలో ఎయిడ్స్ వ్యాధి మరణాల రేటును 76.04 శాతానికి తగ్గించగలిగామని, అవగాహన సదస్సుల ద్వారా 90 శాతం మరణాలను అరికట్టడంతో పాటు నూరు శాతం ఎయిడ్స్ నివారించాలన్నదే లక్ష్యమన్నారు. వ్యాధి బారిన పడిన వ్యాధిగ్రస్తులకు సంపూర్ణ పౌష్టికాహారాన్ని, మందులను అందించడంతో పాటు మానసిక ధైర్యాన్ని కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. సృజన ఇంటెన్సిఫైడ్ కాంపెయిన్‌ను సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఎయిడ్స్ వ్యాధి అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా భాధ్యత కలిగిన పౌరునిగా పరిపూర్ణ చైతన్యంతో మానవతా వాధిగా ఎయిడ్స్ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తానని... మనసా వాచా కర్మణతో అన్ని విషయాలలో ముందుంటానని.. నాతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులు, తోటివారు మీకు తెలుసా కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యేందుకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. కెఎల్ యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అహుతులను అలరించాయి. కార్యక్రమంలో స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సోసైటీ జాయింట్ డైరెక్టర్లు డా. కామేశ్వర ప్రసాద్, డా. మంజుల, డా. భాగ్యలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్ డా. సరస్వతి దేవి, కో-ఆర్డినేటర్ డా. రాజేంద్రప్రసాద్ , డియంఅండ్ హెచ్‌వో యం. సుహాసిని, ఎయిడ్స్ కంట్రోల్ జిల్లా అధికారిణి డా. జి. ఉషారాణి, నెహ్రూ యువ కేంద్ర జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్ రామ్, యువజన సర్వీసుల శాఖ జిల్లా మేనేజర్ సుబ్బారావు, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కో-ఆర్డినేటర్ అరవ రమేష్ పాల్గొన్నారు.

## ఏం జరిగినా జగనే కారణమంటే ఎలా

**తుంగభద్ర గేట్లు కొట్టుకుపోవడంపై అంబటి**

**అమరావతి,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్):**

వరద ఉధృతికి తుంగభద్ర గేటు కొట్టుకుపోయిందని మాజీ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. ఈ విషయంలో కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏం జరిగినా మాజీ సీఎం వైఎస్ జగన్‌కు అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తుంగభద్ర మూడు రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టు అని అంబటి రాంబాబు తెలిపారు. కానీ వైఎస్ జగన్ నిధులు కేటాయించకపోవడం వల్లే కొట్టుకుపోయిందని ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఏది జరిగినా జగన్‌కు అంటగట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు తప్పించుకోవడానికే జగన్‌పై నెపం నెడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు వల్లే పులిచింతల, గుండ్లకమ్మ గేట్లు పోయాయని తెలిపారు. ప్రాజెక్టులపై చంద్రబాబు అమాయకంగా మాట్లాడుతున్నారని అంబటి రాంబాబు విమర్శించారు. కాఫర్ డ్యామ్ లేకుండానే చంద్రబాబు పోలవరం నిర్మిస్తానని అంటున్నారని తెలిపారు. సాధ్యం కాని హామీలు ఇచ్చి చంద్రబాబు అధికారంలోకి వచ్చారని అన్నారు. నాడు సూపర్ సిక్స్ అని ఊదరగొట్టారని.. ఇప్పుడు వాటిని అమలు చేయాలంటే బాబుకు భయమేస్తోందని ఎద్దేవా చేశారు. రెండున్నర నెలలకే కూటమి ప్రభుత్వం ప్రజల నుంచి వ్యతిరేకతను మూటగట్టుకుందని అన్నారు. ఇప్పటికైనా చెప్పిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బొత్స నామినేషన్

**వైసిపికి పూర్తి బలం ఉందని వెల్లడి**

**విశాఖపట్టణం,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్):**

విశాఖ వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. వైజాగ్ కలెక్టరేట్‌లో సోమవారం తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేందుకు వైసీపీకి పూర్తి బలం ఉందని బొత్స సత్యనారాయణ తెలిపారు. 838 ఓట్లలో 500 పైచిలుకు తమకు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ పోటీ పడుతుందని తాను అనుకోవడం లేదని పేర్కొన్నారు. వైసీపీకి పూర్తి బలం ఉన్నప్పుడు కూటమి అభ్యర్థిని ఎందుకు బరిలో నిలుపుతోందని అన్నారు. వైసీపీకి బలం ఉన్నప్పుడు అనైతికంగా ఎందుకు నిలబెడుతున్నారని మండిపడ్డారు. రాజకీయాలంటే వ్యాపారం కాదని బొత్స సత్యనారాయణ అన్నారు. మెజార్టీ ఉంది కాబట్టే తాము పోటీ చేస్తున్నామని ఆయన తెలిపారు. తమకు వివాదం అవసరం లేదని చెప్పారు. రాజకీయాల్లో విలువలు అవసరమని హితవుపలికారు. సంఖ్య దగ్గరగా ఉంటే తప్పు లేదు కానీ మెజార్టీ మొత్తం తమకే ఉన్నప్పుడు టీడీపీ అభ్యర్థిని నిలబడెతుందని అనుకోవడం లేదన్నారు. ఒకవేళ టీడీపీ పోటీ పెడితే అది దుశ్చర్యే అవుతుందని మండిపడ్డారు.

## హిండెన్ బర్గ్ విడుదల నివేదికపై జెపిసి విచారణ

**విపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్**

**న్యూఢిల్లీ,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్):**

సెబీ చీఫ్ మాధబి పురి బచ్, ఆమె భర్త వాటాలు కొనుగోలు చేశారంటూ హిండెన్ బర్గ్ విడుదల చేసిన నివేదికపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)తో దర్యాప్తు చేపట్టాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. చిన్న రిటైల్ వ్యాపారుల సంపదకు భద్రత కల్పించే బాధ్యతను అప్పగించిన సెక్యూరిటీస్ రెగ్యులేటర్ అయిన సెబీ సమగ్రత ఆ సంస్థ చైర్‌పర్సన్‌పై వచ్చిన ఆరోపణలతో తీవ్రంగా రాజీపడిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. ఆమె వాటాలు కొనుగోలు చేసినట్లు వెల్లడైందని, కానీ ఇప్పటికీ ఆమె రాజీనామా చేయకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని వీడియో ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త ఆరోపణలు వెలుగుచూడటంతో ఈ అంశాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరిస్తోందా? అని ప్రశ్నించారు. అదానీ గ్రూప్‌పై హిండెన్ బర్గ్ నివేదికతో లక్షలాది మంది భారతీయుల పొదుపులు ప్రమాదంలో ఉన్నాయని.. ఈ అంశంపై విచారణ చేపట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. ఒకవేళ ఆరోపణలు వాస్తవమై? వ్యాపారులు కష్టపడి దాచుకున్న సంపద పోగొట్టుకుంటే ప్రధాన మంత్రా లేదా సెబీ చీఫ్ లేదా అదానీ ఎవరు బాధ్యత వహిస్తారు? అని ప్రశ్నించారు. ఈ అంశంలో జెపిసి విచారణకు ప్రధాని ఎందుకు వెనకడుగు వేస్తున్నారో స్పష్టమౌతోందని అన్నారు. స్టాక్ మార్కెట్‌లో చిన్న, మధ్యతరగతి పెట్టుబడిదారు లకు భద్రత కల్పించాలంటే జెపిసి విచారణ తప్పనిసరి అని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. భారత రాజ్యాంగ విలువలను పక్కన పెట్టి తన మిత్రులను కాపాడుకునేందుకు ప్రధాని యత్నిస్తుంటారని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. తమ మిత్రులైన కార్పోరేట్ల అవినీతి విధానాలను రక్షించేందుకు, కేవలం కార్పోరేట్ ప్రయోజనాలను కాపాడేందుకు మాత్రమే బిజెపి పనిచేస్తోందని సిపిఐ(ఎం) ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా పేర్కొన్నారు. జెపిసి విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. జెపిసి విచారణ చేపట్టాల్సిందేనని సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ డిమాండ్ చేశారు.

## రాయచోటి జిల్లాలో బస్సు ప్రమాదం

**స్కూల్ వ్యాన్ బోల్తాపడి చిన్నారి మృతి**

**రాయచోటి,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్) :**

రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం చిన్నఓరంపాడు వద్ద సోమవారం ఉదయం స్కూల్ వ్యాన్ బోల్తా పడి భవిష్య (8) అనే చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది. ఓబులవారిపల్లె మండలంలోని శ్రీవాణి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన స్కూల్ వ్యాన్ విద్యార్థులతో వెళుతున్న సమయంలో పాములేరు వంతెన వద్ద రోడ్డుపై ఉన్న గుంతలను తప్పించబోయి అదుపుతప్పి 10 అడుగుల కింద పడిపోవడంతో ఆకే పార్టీ మధుసూదన్ రెడ్డి కుమార్తె భవిష్య వ్యాను కిందపడి అక్కడికక్కడే మృతి చెందింది. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని మరికొంతమందికి గాయాలు కావడంతో వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. సిఐ టి బాబు, ఎస్ఐ మహేష్, తహశీల్దారు పీర్ మున్ని ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకొని కేసు నమోదు చేసి, చిన్నారి భవిష్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోడూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. రోడ్లు గుంతలమయంగా ఉండడం, స్కూల్ వ్యాన్లు కండిషన్‌లో లేకపోవడం, డ్రైవర్ల నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

## తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

**అప్రమత్తం చేసిన వాతావరణ శాఖ**

**హైదరాబాద్,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్):**

తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ వర్ష సూచన చేసింది. ఏపీలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. తెలంగాణలో 2 రోజుల పాటు వానలు పడతాయని సూచించింది. నిర్మల్, భూపాలపల్లి, ములుగు, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కొత్తగూడెంలో వర్షాలు పడతాయని పేర్కొంది. ఇక భాగ్యనగరం హైదరాబాద్‌లో తేలికపాటి వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. సికింద్రాబాద్‌లో కూడా వర్షాలు పడతాయని పేర్కొంది.నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. వర్షంలో ముందుకు కదలలేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు ఆకాశం మేఘావృతమై ఉంది. భారీ వర్షం కురుస్తుందని ఐఎండీతెలిపింది. ఆదివారం రాత్రి పలుప్రాంతాల్లో రికార్డు స్థాయి వర్షం పడింది. ఉస్మానియా యూనివర్శిటీ ప్రాంతంలో సుమారు 90 మిల్లీమీటర్ల రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. ఎన్‌సీహెచ్ కాలనీలో 87.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అడిక్‌మెంట్‌లో 80.8 మిల్లీమీటర్లు.. బౌద్ధనగర్‌లో 80.9. మి.మీ. బారీ వర్షం కురిసింది. ద్రోణి ప్రభావంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మోస్తరు, భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే నాలుగైదు జిల్లాలకు అధికారులు అరెంజ్ అలెర్టు జారీ చేశారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీకి సంబంధించి సోమవారం సాయంత్రం, రానున్న రెండు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నిన్న అర్ధరాత్రి నుంచి సోమవారం ఉదయం 7 గంటల వరకు హైదరాబాద్ నగర ప్రాంతాలు షేక్‌పేట, టోలీ చౌక్, ఉత్తరపల్లి, రాజేంద్ర నగర్, లంగర్ హౌస్, ఉస్మానియా, తార్నాక ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అలాగే బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మణికొండ, హైటెక్‌సిటీ, అమీర్‌పేట్, పంజాగుట్ట, ఫిలింనగర్, భరత్‌నగర్, బోరబండ, దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట్, కోఠి ప్రాంతంలో కుండపోత వాన పడింది. ఉప్పల్, ఎల్‌బీనగర్, ఎస్ఆర్ నగర్‌లోనూ వర్షం దంచికొట్టింది. భారీ వర్షంతో పలు ప్రాంతాల్లో రోడ్లు జలమయం అయ్యాయి. ఈ క్రమంలో పలుచోట్ల వాహనదారులు తమ వాహనాలను రోడ్డు పక్కన నిలిపివేశారు.


## మహిళలపై అత్యాచారాలు అరికట్టేందుకు చర్యలు

**గంజాయి నిర్మూలనకు కఠినమైన ఆదేశాలు**
**త్వరలోనే పోలీస్ ఉద్యోగాలను భర్తీ**
**రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత**



**రాజమండ్రి,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగులకు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత శుభవార్త చెప్పారు. త్వరలోనే పోలీస్ ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో పటిష్టమైన పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. రాజమండ్రి పర్యటనలో భాగంగా సోమవారం నాడు మీడియాతో మాట్లాడిన అనిత.. రాష్ట్రంలో శాంతి భద్రతలపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి పెట్టామని, గంజాయి సాగు నుంచి గిరిజనులను దూరం చేసేందుకు కృషి చేస్తూ, గంజాయి లేని రాష్ట్రంగా మారుస్తామన్నారు. కొవ్వూరు తనకు పుట్టింటి లాంటిదని.. కొవ్వూరు పోలీస్ స్టేషన్‌ను మోడ్రన్ పోలీస్ స్టేషన్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు హోంమంత్రి. బ్లేడ్ బ్యాచ్ వంటి వాళ్లపై ప్రత్యక్షంగా నిగాపెట్టామని హోంమంత్రి చెప్పారు. ఇదిలాఉంటే.. హోంమంత్రి ప్రకటనతో ఉద్యోగార్థుల్లో ఆశలు చిగురించాయి. ప్రస్తుతం రాష్ట్ర పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో 19 వేలకు పైగా ఖాళీలు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే 6,100 పోస్టుల భర్తీ ప్రక్రియ కోర్టు కేసుల కారణంగా నిలిచిపోయింది. వీటినే భర్తీ చేస్తారా? లేక కొత్త నోటిఫికేషన్ కూడా రిలీజ్ చేస్తారా? అనే సందేహం వ్యక్తమవుతోంది. మొత్తంగా చూస్తే రాష్ట్రం పోలీస్ శాఖలో సుమారు 22 వేల ఖాళీలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో కానిస్టేబుల్ పోస్టులే ఎక్కువగా ఉన్నాయి. మరి ఈ భర్తీ ప్రక్రియ ఎప్పుడు ప్రారంభిస్తారనేది తెలియదు. కాగా, రాష్ట్రంలో పోలీస్ ఉద్యోగాల భర్తీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ నియామక మండలి చేపడుతుంది.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# సుప్రీంలో కవితకు దక్కని ఊరట

**మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ**
**ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ**
**విచారణ ఆగస్ట్ 20కి వాయిదా వేసిన దర్మాసనం**

**న్యూఢిల్లీ,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్) :**

సుప్రీంకోర్టులో కవితకు ఊరట దక్కలేదు. ఆమెకు మధ్యతంర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం తిరస్కరించింది. ఆమె బెయిల్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది. కవిత పిటిషన్‌పై సుప్రీంకోర్టు పెద్ద ట్విస్ట్ ఇచ్చింది. ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. స్పందన తెలియజేయాలని కేంద్ర ఏజెన్సీలను కోర్టు కోరింది. తదుపరి విచారణను ఆగస్టు 20కి వాయిదా వేసింది. మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. ఈ కేసుపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ విశ్వనాథ్ ధర్మాసనం విచారణ జరిపింది.సీబీఐ, ఈడీ కేసులలో బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు తీర్పును కవిత సవాల్ చేశారు. మార్చి 15న కవితను ఈడీ అరెస్టు చేయగా.. ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. ఇక కవిత తరుఫున న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. 5 నెలల నుంచి ఆమె జైల్లో ఉన్నారు. 463 మంది సాక్షులను విచారించామని ధర్మాసనం పేర్కొంది. కాగా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తిహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్‌పై ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే కవితకు ట్రయల్ కోర్టు, ఢిల్లీ హై కోర్టు బెయిల్ నిరాకరించాయి. దీంతో ఆమె ఆశలన్నీ సుప్రీంకోర్టు పైనే పెట్టుకున్నారు. ఇవాళ తనకు బెయిల్ వస్తుందని ఆమె భావించినట్టు సమాచారం. తనపై ఈడీ, సీబీఐలు నమోదు చేసిన కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత ఈ నెల 8న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనకు బెయిల్ ఇవ్వడానికి నిరాకరిస్తూ ఢిల్లీ హైకోర్టు జూలై 1న ఇచ్చిన తీర్పును సవాల్ చేశారు. సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్(క్రిమినల్) దాఖలు చేశారు. అక్కడ కూడా వాయిదా పడింది. ఇక బెయిల్ కోసం మరో వారం పాటు కవిత వేచిచూ?డాల్సిన పరిస్థితి నెలకొంది. అప్పుడైనా బెయిల్ వస్తుందో రాదో వేచిచూడాల్సి ఉంది.

ప్రస్తుతం కవిత తీహార్ జైల్లో ఉన్నారు. ఆమెను బయటకు తీసుకొచ్చేందుకు ఆమె కుటుంబం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే ఆమె సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఇటీవలే ఢిల్లీకి వెళ్లారు. ఆ సమయంలో వారిద్దరూ కవితకు బెయిల్ అంశంపై చర్చించారని జోరుగా ప్రచారం సాగింది. ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ కోర్టులో నిరాశే ఎదురవ్వడం గమనార్హం.ఢిల్లీ హైకోర్టులో ఢిల్లీ మద్యం పాలసీ కేసులో దర్యాప్తు సంస్థలు దాఖలు చేసిన చార్జ్‌షీట్‌లో 50 మందిని నిందితులుగా పేర్కొన్నాయని... అందులో కవిత మాత్రమే మహిళ అని ఆమె తరుఫు సీనియర్ న్యాయవాదులు గతంలో ఢిల్లీ హైకోర్టులో వాదించారు. మహిళలకు కొన్ని ప్రత్యేక వెసులుబాట్లను చట్టాలు కల్పించాయని తెలిపారు. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని కవితకు బెయిల్ ఇవ్వాలన్నారు. ఈ నేపథ్యంలో దర్యాప్తు సంస్థల తీరును ఆమె తరుఫు న్యాయవాది తప్పుబట్టారు. కవిత విషయంలో దర్యాప్తు సంస్థలు మొదటి నుంచీ చట్టాలను ఉల్లంఘిస్తూనే ఉన్నాయని.. అరెస్టు సమయంలో కనీస నిబంధనలు పాటించలేదని.. మహిళలకు ప్రత్యేక రక్షణలు ఉన్నాయని వాటి కింద కవితకు బెయిల్ ఇవ్వాలని కవిత తరఫున సీనియర్ న్యాయవాదులు వినిపించిన వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు.

# పెట్టుబడులే లక్ష్యంగా.. సిఎం రేవంత్ పర్యటన

**బిఆర్ఎస్ దుష్ప్రచారాలపై ఎంపి చామల మండిపాటు**

**హైదరాబాద్,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా విదేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. అమెరికా పర్యటన ముగిసి దక్షిణ కొరియాకు సీఎం రేవంత్ బృందం వెళ్లిందని చెప్పారు. ఇప్పటివరకు రూ.31,500 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి పలు కంపెనీలు ముందుకొచ్చాయని అన్నారు. ఐటీ, ఫార్మా, ఏఐ కంపెనీలతోపాటు మరికొన్ని కంపెనీలు ఇన్వెస్ట్ చేయడానికి అగీకరించాయని చెప్పారు. 8 నెలల్లో రెండు సార్లు విదేశీ పర్యటనలు జరిగాయని చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులు అందరికీ తెలుసునని చెప్పారు. చెప్పినట్టుగా సీఎం రేవంత్ రైతు రుణమాఫీ చేశారని గుర్తుచేశారు. అయితే బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ సర్కార్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ విదేశీ పర్యటనపై కూడా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తాము తప్పులు చేస్తే నిలదీయండి కానీ బురద జల్లవద్దని హితవు పలికారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో పదేళ్ల కుటుంబ పాలన సాగిందని చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. వారే అన్ని పదవులు పొందారని అన్నారు. జాబ్ క్యాలెండర్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ సర్కారుదేనని తెలిపారు. అక్రమంగా సంపాదించిన సొమ్ముతో సోషల్ మీడియాను పెంచి పోషిస్తున్నారని విమర్శలు చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ బంధువులైన తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి వస్తే స్వాగతిస్తామని అన్నారు. తప్పుడు ప్రచారాలను మానుకోవాలని సూచించారు. పదేళ్ళ చేయనిది.. 8 నెలల్లోనే చేయాలని ప్రశ్నించారు. కొంత సమయం ఇస్తే అన్ని పూర్తి చేస్తామని వివరించారు. కాళేశ్వరం, సుంకిశాల కూలడానికి తామే కారణం కాదని .. సుంకిశాల తప్పిదం బీఆర్ఎస్‌దేనని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలు 8 మంది ఉన్నారు. కాంగ్రెస్ ఎంపీలు కూడా 8 మంది ఉన్నామని అందరం కలిసి కేంద్రం నుంచి తెలంగాణకు అభివృద్ధి కోసం నిధులను తెచ్చుకుందామని చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు.

# బంగ్లాదేశ్‌లో మైనార్టీ హిందువుల రక్షణ

**తక్షణ చర్యలు తీసుకోవాలన్న డిప్యూటి సిఎం పవన్**
**హిందువులు లక్ష్యంగా దాడులు సరికాదంటూ ట్వీట్**

**అమరావతి,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్):**

బంగ్లాదేశ్ పరిస్థితులపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. బంగ్లాదేశ్ నుండి ఇటీవల చిత్రాలు హృదయ విదారకంగా ఉన్నాయన్నారు. బంగ్లాదేశ్ కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు ప్రదీప్ భౌమిక్‌ను పగటి వెలుగులో క్రూరంగా హ్యాకింగ్ చేయడం నుంచి హిందూ దేవాలయాలను (ఇస్కాన్ / కాళీ మాత దేవాలయం) ధ్వంసం చేయడం వరకు మైనారిటీలను దారుణంగా చంపడం, హిందూ మైనారిటీలపై క్రైస్తవులు, బౌద్ధులపై హింసను లక్ష్యంగా చేసుకోవడం వరకు,అహ్మదీయులు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నారన్నారు. బంగ్లాదేశ్‌లో తక్షణ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. శాంతి భద్రతలను పునరుద్ధరించాలని తాను భారతదేశంలోని బంగ్లాదేశ్ హైకమిషన్‌ను కోరుతున్నానన్నారు. బంగ్లాదేశ్‌లోని మైనారిటీలు, హిందువులందరికీ భద్రత, భద్రతతో పాటు స్థిరత్వం కోసం ప్రార్థిస్తున్నాను అంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు. కాగా.. బంగ్లాదేశ్‌లో హిందువుల ఆలయాలు, ఇళ్లు, వ్యాపార సంస్థలపై దాడిని నిరసిస్తూ ఢాకా, చట్టగ్రాం నగరాలలో వరుసగా రెండోరోజూ వేలాదిమంది హిందువులు ఆందోళనలు నిర్వహించారు. వారికి సంఘీభావంగా వేలాదిమంది ముస్లింలు, విద్యార్థులు ఆందోళనల్లో పాల్గొన్నారు. మైనారిటీలను వేధిస్తున్నవారిపై విచారణ వేగవంతానికి ప్రత్యేక ట్రైబ్యునళ్లను ఏర్పాటు చేయాలని, పార్లమెంటులో 10 శాతం సీట్లను మైనారిటీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఢాకాలోని షాబాగ్ ప్రాంతంలో నిరసన సందర్భంగా మూడు గంటలపాటు ట్రాఫిక్ స్తంభించింది. మరోవైపు బంగ్లాదేశ్‌లో హిందువులపై హింసాత్మక దాడులు పెరగడాన్ని నిరసిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తాయి. దాడులను ఖండిస్తూ లండన్, వాషింగ్టన్ డీసీ సహా ప్రధాన నగరాలలో ప్రదర్శనలు నిర్వహించారు. లండన్‌లోని పార్లమెంటు భవనం ఎదుట ఆందోళనకారులు బంగ్లాదేశ్ జెండా, చిహ్నాలతో నిరసన తెలిపారు. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వివిధ మానవహక్కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం వద్ద కూడా శనివారం ఆందోళన నిర్వహించారు. కాగా, దేశంలో మైనారిటీలపై జరుగుతున్న దాడుల్ని బంగ్లాదేశ్ తాత్కాలిక నేత మొహమ్మద్ యూనస్ ఖండించారు. హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులను కాపాడవలసిందిగా యువతను కోరారు.

# పంద్రాగస్ట్ వేడుకలకు గోల్కొండకోట ముస్తాబు

**ఏర్పాట్లను పరిశీలించిన సిఎస్ శాంతికుమారి**
**15న తొలిసారి జెండా ఎగురేయనున్న సిఎం రేవంత్**

**హైదరాబాద్,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్):**

రేవంత్ రెడ్డి పంద్రాగస్టు వేడుకలను గోల్కొండ కోటపైనే ప్రారంభిస్తారు. సీఎం హోదాలో ఆయన తొలిసారి గోల్కొండపై త్రివర్ణ పతాకం ఎగురవేయనున్నారు. అనంతరం అక్కడి నుంచి రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. తెలంగాణ ఆవిర్భావం నుంచి 2023 స్వాతంత్య్ర వేడుకల వరకు మాజీ సీఎం కేసీఆరే గోల్కొండపై జెండా ఎగురవేసేవారు. కాగా.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తొలిసారి జెండా పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యమంత్రి 8 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాలు వివరిస్తూనే.. గత బీఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలను ఎత్తిచూపుతూ ప్రసంగం సాగనుంది. ముఖ్యమంత్రి సహా, ప్రముఖులు గోల్కొండ కోటకు తరలిరానుండటంతో ఏర్పాట్లను సీఎస్ శాంతకుమారి సోమవారం పరిశీలించారు. అమెరికా పర్యటన ముగించుకుని వచ్చి గోల్కొండలో ఏర్పాట్లను ఆమె పర్యవేక్షించారు. వర్షం కురిస్తే.. వేడుకలకు హాజరయ్యేవారు తడవకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. వీఐపీలు రానున్న నేపథ్యంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా బందోబస్తు, ట్రాఫిక్ ఏర్పాట్లు, పార్కింగ్ పై దృష్టి సారించాలని పోలీసులను ఆమె ఆదేశించారు. కాగా.. ఈ స్వాతంత్ర్య వేడుకల్లో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఓ వైపు సీఎస్ ఆదేశాలతో అధికారులు పరుగులు పెడుతుంటే.. అదే స్థాయిలో గోల్కొండ కోట ముస్తాబవుతోంది. ఏటా రాష్ట్ర ప్రభుత్వం గోల్కొండలో స్వాతంత్య దినోత్సవాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. జెండా వందనం చేసేందుకు ముఖ్యమంత్రి, మంత్రులు రానున్న నేపథ్యంలో అనేక భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రముఖుల ముందు నిర్వహించే పరేడ్‌కి సంబంధించి రిహార్సల్స్ కూడా జరుగుతున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు, ఈ పరేడ్ స్వాతంత్య్ర వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.








# కెసిఆర్ సంకల్పంతోనే సీతారామ పూర్తి

**కాంగ్రెస్ 7 నెలల్లోనే ప్రాజెక్ట్ పూర్తి చేసినట్లు బిల్డప్**
**మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు**

హైదరాబాద్,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్): సీతారామ ఎత్తిపోతల పథకం కేసీఆర్‌కు ఇష్టమైన ప్రాజెక్టు అని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం జిల్లాకు కరవు బాధలు తీర్చాలని సీతారామ ప్రాజెక్టు కోసం సంకల్పం చేసింది కేసీఆర్ అని అన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా దాన్ని నిర్మించాలను కున్నారని చెప్పారు. '8 నెలల్లో సీతారామ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందా? కాంగ్రెస్ నేతలు పరాన్న జీవులుగా ప్రవర్తిస్తున్నారు. వారి ప్రవర్తనతో ప్రజలు నవ్వుకుంటున్నారు. ఖమ్మం జిల్లాలో మంత్రులు పోటీపడి పర్యటనలు చేస్తున్నారు. మేము ఇచ్చిన ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని చెప్పుకొంటు న్నారు. మేము చేసిన ప్రతి మంచి పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని చెప్పుకొంటున్నారు. కేసీఆర్ కాకుండా సీతారామ ప్రాజెక్టును వేరేవారు రూపకల్పన చేసి ఉంటే అంత బాగా ఉండేదా? కాంగ్రెస్ పాలనలో ఖమ్మం జిల్లాకు చుక్క నీరు కూడా ఇవ్వలేదు. కానీ, కేసీఆర్ ఈ జిల్లాలో రెండు పంటలు పండే విధంగా ప్రాజెక్టు రూపకల్పన చేశారు. వందేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఆలోచన చేశారు. 8 ప్యాకేజీల్లో 5 భారాస ప్రభుత్వం చేసిందే. మరో 3 ప్యాకేజీల్లో 80 శాతం పనులు మేమే పూర్తి చేశాం' అని హరీశ్‌రావు తెలిపారు.




# రాష్ట్రంలో విద్యుత్ కోతలు

**పులికల్ దళితవాడే ఇందుకు నిదర్శనం**
**ఎక్స్‌లో పోస్ట్ చేసిన కెటిఆర్**



హైదరాబాద్, ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్): రాష్ట్రంలో విద్యుత్ కోతలు కొనసాగుతూనే ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో అయితే రోజుల తరబడి కరెంట్ ఉండడం లేదు. తెలంగాణలో కరెంట్ కోతల్లేవని, అన్ని రంగాలకు 24 గంటల కరెంట్ అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. అయితే కరెంట్ కోతలపై ప్రభుత్వం అబద్దాలాడుతోంది అనడానికి ఈ ఘటనే నిదర్శనం అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజ మండలం పులికల్ గ్రామంలోని దళిత వాడలో గత వారం రోజులుగా కరెంట్ లేదు. దళిత కుటుంబాలన్నీ చీకట్లోనే ఉంటున్నాయి. గ్రామంలోని ఇతర బీసీ కాలనీల్లో కరెంట్ ఉన్నప్పటికీ, దళిత వాడలో మాత్రం కరెంట్ లేదు. విషయంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. దళిత వాడలో వారం రోజులుగా కరెంట్ లేదు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జర చూడండి అని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా దళిత వాడ ప్రజలు గ్రామ సర్పంచ్‌తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడుతున్నారు. మాదిగలంటే ప్రభుత్వానికి ఇంత చిన్నచూపా..? అని నిలదీస్తున్నారు. బీసీ కాలనీల్లో కరెంట్ ఉంది. సర్పంచ్ కూడా మా కాలనీకి రావడం లేదు. ఇప్పటికే అధికారులను అడిగాం.. కానీ పట్టించుకోవడం లేదు.. కరెంట్ లేకపోవడంతో కాలనీలోకి పాములు వచ్చినా కనిపించడం లేదని, ఇప్పుడే ఒక పామును చంపామని దళితులు వాపోయారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం । ఆగస్టు । 13 । 2024



# భద్రతపై రాద్ధాంతం చేస్తున్న జగన్

**సెక్యూరిటీ లేనిదే ప్రజల్లోకి రాలేక పోతున్న మాజీసీఎం**
**రాజమండ్రి సెంట్రల్ జైలును పరిశీలించిన అనిత**
**స్నేహ బ్లాక్‌లో చంద్రబాబును ఉంచిన గది పరిశీలన**
**జైలులో అసౌకర్యాలపై ఉద్వేగానికి గురైన హోంమంత్రి**




**రాజమహేంద్రవరం,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్):**

వైకాపా అధ్యక్షుడు జగన్ సెక్యూరిటీని తాము తగ్గించలేదని.. భద్రత కుదించారంటూ ఆయన అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. 'సెక్యూరిటీ లేకపోతే ప్రజలు దాడి చేస్తారని జగన్ భయపడుతున్నారని అన్నారు. సిఎంగా ప్రజలను పట్టించుకోలేదని, ఇప్పుడేమో ప్రజల్లోకి రాలేక పోతున్నారని ఎద్దేవా చేశారు. రాజమహేంద్రవరం జైలును పరిశీలించిన అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో 20 వేల మంది పోలీసుల కొరత ఉంటే ఆయనకు 900 మంది సెక్యూరిటీ కావాలా? మా అధినేత చంద్రబాబు ఎలాంటి తప్పు చేయక పోయినా 53 రోజులు జైలులో పెట్టారు. నేడు పరిస్థితులు తారుమారయ్యాయి. స్నేహ బ్లాక్ వద్దకు వెళ్లాక భావోద్వేగానికి గురయ్యాను. జైలులో ఖైదీల సౌకర్యాలు పరిశీలించాను' అని అనిత తెలిపారు. జగన్ భద్రతను ఎవరూ తొలగించలేదని అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. సెక్యూరిటీ లేకపోతే ప్రజలు తిరగబడతారని భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. రూల్స్ ప్రకారం మాజీ ముఖ్యమంత్రికి ఇవ్వాల్సిన భద్రత కల్పించామని చెప్పారు. రాజమండ్రి సెంట్రల్ జైలును హోంమంత్రి వంగలపూడి అనిత సోమవారం పరిశీలించారు. జైలు ఆధ్వర్యంలో పెట్రోలు బంక్‌ను ప్రారంభించిన అనంతరం.. సెంట్రల్ జైలులో ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్నేహ బ్లాక్ వద్దకు వెళ్లాక హోం మంత్రి భావోద్వేగానికి గురయ్యారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం చంద్రబాబును జైలుకు పంపించడాన్ని ఆమె గుర్తుకు తెచ్చుకున్నారు. తమ నాయకుడిని 53 రోజులు అన్యాయంగా జైల్లో ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రోజులు గుర్తుకువచ్చి బాధగా అనిపిస్తుందని అన్నారు. వైసీపీ పాలనలో అక్రమ కేసులకు చంద్రబాబు కూడా బాధితుడిగా మారారని పేర్కొన్నారు. అక్రమ పాలనలో రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలు పాతాళానికి పడిపోయాయని తెలిపారు. వాళ్ల పాపాలు పండాయని.. అందుకే జన నాయకుడిని బాధపెట్టిన వైసీపీని పాతాళానికి తొక్కేలా ప్రజలు బలమైన తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు. రానున్న రోజుల్లో సెంట్రల్ జైలులో సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని వంగలపూడి అనిత తెలిపారు. జైలు సిబ్బందికి ఆరోగ్య భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. పోలీసు సిబ్బంది తరహాలో తమకు కూడా ఈఎల్స్ కావాలని జైలు సిబ్బంది అడిగారని.. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. సెంట్రల్ జైలులో డీఅడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను కూడా ప్రభుత్వానికి విన్నవిస్తానని అన్నారు. అలాగే ఖైదీలకు క్షమాభిక్షను కూడా తిరిగి తీసుకొస్తామని చెప్పారు. వైసీపీ పాలనలో సీఎం చంద్రబాబుని ఎన్ని అవమానాలకు గురి చేశారో గుర్తుకు వస్తే మనసుకు బాధ కలుగుతుందని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. జైలు పరిసరాలను గమనించారు. ఈ సందర్భంగా అప్పటి వైసీపీ ప్రభుత్వం సీఎం చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి రాజమండ్రి సెంట్రల్ జైలుకి పంపించడాన్ని అనిత గుర్తు చేసుకున్నారు. లోపల కలియదిరిగిన ఆమె స్నేహ బ్లాక్ చూడగానే భావోద్వేగానికి గురయ్యారు. మాజీ సీఎం జగన్ సర్కార్ చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి 52 రోజులు అకారణంగా జైల్లో పెట్టి వేధించింది. ఆయన్ని రాజమండ్రి సెంట్రల్ జైల్లోని స్నేహ బ్లాక్‌లో ఉంచారు. స్నేహ బ్లాక్‌లో వసతులను చూసి అనిత చలించిపోయారు. వైసీపీ కక్ష సాధింపు రోజులు గుర్తుకువచ్చి బాధపడ్డారు.రానున్న రోజుల్లో సెంట్రల్ జైల్లో సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతాం' అని వంగలపూడి అనిత పేర్కొన్నారు.

## వేగంగా మదనపల్లె కేసు విచారణ: మంత్రి

**తిరుపతి,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్):**



మదనపల్లె ఫైళ్ల దగ్ధం కేసు విచారణ వేగంగా సాగుతోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. తిరుపతి వకుళామాతను ఆయనతో పాటు మంత్రి గొట్టిపాటి రవికుమార్ దర్శించుకున్నారు. అనంతరం అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు. 'పెద్దిరెడ్డి అనుచరుల ఇళ్లలో భూముల అక్రమాలకు సంబంధించి వందల ÷ళ్లు దొరికాయి. మదనపల్లె÷ళ్లె దగ్ధం కేసులో ఎంతటి వారున్నా వదిలిపెట్టేది లేదు. పెద్దిరెడ్డి బాధితులు వేల సంఖ్యలో ఉన్నారు. ఆ కుటుంబం చేసిన వందల ఎకరాల భూకబ్జాలకు ఆధారాలున్నాయి. తిరుపతి, చిత్తూరు, రాజంపేట నియోజకవర్గంలో బాధితులు అధికంగా ఉన్నారు. వైకాపా హయాంలోని అన్ని కుంభకోణాలను బయటపెడతాం' అని అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

## కోల్‌కతాలో వైద్యురాలి హత్యాచారం

**తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**హైదరాబాద్,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్):**

కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో 31 ఏండ్ల ట్రైనీ డాక్టర్‌పై ఆస్పత్రి ప్రాంగణంలో హత్యాచారం జరిగినట్లు ఆరోపణలు రావడం దిగ్భ్రాంతిని కలిగించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితురాలి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులకు సానుభూతి తెలిపారు. ఇది భరించాల్సిన అంశం కాదని, మరీ ఇంత క్రూరత్వానికి ఒడిగట్టిన వారెవరినీ వదిలిపెట్టకూడదని ఎక్స్ వేదిగా డిమాండ్ చేశారు.మమతా బెనర్జీ ప్రభుత్వం నేరస్తుడిని పట్టుకోవడంతోపాటు బాధితులకు న్యాయం చేస్తుందని విశ్వసిస్తున్నానని చెప్పారు. ఈ ఘటనపై నిరసన తెలుపుతున్న వైద్యులకు సంఘీభావం ప్రకటించారు. దవాఖానలో వైద్యులు సురక్షితంగా ఉండలేకపోతే, మన ఆడపిల్లలు ఎక్కడైనా క్షేమంగా ఉంటారా అని ప్రశ్నించారు.కాగా, కోల్‌కతాలో ఆర్‌జీ కర్ కాలేజీలో 28 ఏండ్ల ట్రైనీ డాక్టర్ హత్యకు గురయ్యారు. శుక్రవారం రాత్రి అర్ధనగ్న స్థితిలో బాధితురాలి మృతదేహం లభ్యమైంది. ఆమెపై లైంగికదాడి జరిగినట్టు నిర్ధారణ అయింది. నిందితుడు సంజయ్‌రాయ్‌ని పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. శుక్రవారం రాత్రి అతడి విరిగిన ఇయర్‌ఫోన్ వైద్యురాలి హత్య జరిగిన సెమినార్ రూమ్‌లో దొరికింది. అదే అతడిని పట్టించింది. ఆ రోజు తెల్లవారుజామున 4 గంటలకు ఎమ్జ్గ÷న్సీ భవనంలోకి వెళ్తున్నప్పుడు బ్లూటూత్ డివైజ్ అతని మెడలో ఉంది.40 నిముషాల అనంతరం బయటకు వచ్చేటప్పుడు అది అతడి మెడలో లేదు. కొంతసేపు పెనుగులాట తర్వాత డాక్టర్‌ను గొంతు పిసికి చంపినట్టు నిందితుడు అంగీకరించాడని పోలీసులు చెప్పారు. ఆ సమయంలో నిందితుడు మద్యం మత్తులో ఉన్నాడన్నారు. సంజయ్ రాయ్‌కు ఇదివరకే నాలుగుసార్లు పెండ్లిండ్లు అయ్యాయి. అయితే అతని ప్రవర్తన కారణంగా ముగ్గురు భార్యలు అతడిని వదిలి వెళ్లిపోగా. నాలుగో భార్య గత ఏడాది మరణించింది. సంజయ్ రాయ్ పోలీస్ పౌర వాలంటీర్‌గా పనిచేస్తున్నాడు.

## గొలుసుకుట్టు చెరువులకు రక్షణ

**నాలాల ఆక్రమణల తొలగింపు**
**చెరువు అడుగుల్లో భూములు కొనొద్దు**
**హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక**

**హైదరాబాద్,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్):**

గొలుసుకట్టు చెరువులన్నీ పునరుద్ధరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. చెరువులకు నీటిని మళ్లించే నాలాలు పూడుకుపోయాయని, అవకాశవాదం వల్ల గొలుసుకట్టు చెరువులన్నీ మాయమయ్యాయని, చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో ఎవరూ స్థలాలు కొనుగోలు చేయవద్దని సూచించారు. సోమవారం రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. చెరువుల పరిరక్షణకు అందరితో కలిసి మేథోమదనం చేస్తామని, పార్కు స్థలాలు పరిరక్షించే కాలనీ సంఘాలను సమర్థిస్తామని, పార్కు స్థలాల్లో ఫెన్సింగ్ వేసేందుకు కాలనీ సంఘాలు సహకరిస్తున్నామని, బస్తీ వాసుల మెరుగైన జీవన ప్రమాణాలు పెరగాలని, నందగిరి హిల్స్ సొసైటీతో మాకు ఎలాంటి ఒప్పందం లేదని, చందానగర్‌లో గతేడాది బఫర్ జోన్‌లో నిర్మాణాలకు అనుమతులిచ్చారని, ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తే హైడ్రా చర్యలు తప్పవని రంగనాథ్ హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో మెరుగైన ఫలితాలు చూస్తారని, బఫర్ జోన్, ఎఫ్‌టిఎల్ పరిధిలో నిర్మాణాలు కట్టాలంటే భయపడే స్థితికి తీసుకొస్తామని హెచ్చరించారు. అక్రమంగా అనుమతులు ఇచ్చే అధికారులపై విచారణ చేసి ప్రభుత్వానికి వివరిస్తామన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో చెరువులు, కుంటలు అన్నీ కలిపి 400కిపైగా ఉన్నాయని, హైడ్రా చెరువలను ప్రధానంగా తీసుకుందని, ఎన్ఆర్ఎస్‌సి నివేదిక ప్రకారం 44 ఏళ్లలో చాలా చెరువు కనుమరుగు అయ్యాయని, చాలా చెరువులు 60 శాతం, కొన్ని 80 శాతం అక్రమణలకు గురయ్యాయని, దీంతో చెరువుల పరిధిలోని ఆక్రమణలను గుర్తిస్తున్నామని, చెరువల ఆక్రమణలను అడ్డుకోకపోతే హైదరాబాద్ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోందని రంగనాథ్ పేర్కొన్నారు. త్వరలోనే హైడ్రాకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సిబ్బందిని సమకూరుస్తుందని, హైడ్రాకు త్వరలోనే ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఉంటుందని, ప్రజల నుంచి హైడ్రాకు వందలాది ఫిర్యాదులు వస్తున్నాయని వివరించారు. 2500 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో హైడ్రా పరిధిలో ఉందని, దశల వారీగా హైడ్రా పని చేస్తుందని తెలియజేశారు. తొలి దశలో ఆక్రమణలను అడ్డుకోవడం హైడ్రా చేసే పని అని, రెండో దశలో ఆక్రమించి నిర్మించిన భవనాలపై చర్యలు, అనుమతుల నిరాకరణ ఉంటుందని, మూడో దశలో చెరువుల పూడిక తీసి వాన నీటిని మళ్లించి పునర్జీవనం కల్పించడం జరుగుతుందని ఆయన వివరణ ఇచ్చారు.

## పూజా ఖేడ్కర్‌కు ఢిల్లీ హైకోర్టులో ఉపశమనం

**అరెస్ట్ చేయకుండా స్టే విధించిన కోర్టు**

**న్యూఢిల్లీ,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్):**

నకిలీ ధృవపత్రాలతో ఐఏఎస్ ఉద్యోగం పొందిందన్న ఆరోపణ ఎదుర్కొంటున్న పూజా ఖేడ్కర్ కు ఢిల్లీ హైకోర్టు నుంచి ఉపశమనం లభించింది. ఆమె అరెస్టుపై స్టే ఇచ్చింది. సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో నకిలీ ధృవపత్రాలతో ఉత్తీర్ణత సాధించిందన్న ఆరోపణపై ఢిల్లీ పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. కాగా ముందస్తు బెయిలు కోరుతూ పూజా ఖేడ్కర్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఆమె అరెస్టుపై ఆగస్టు 21 వరకు స్టే ఇచ్చింది కోర్టు. అంతేకాక ఊరట ఇవ్వడాన్ని నిరాకరించిన ట్రయల్ కోర్టు తీర్పును తప్పుపట్టింది. ఇదివరలో పూజా ఖేడ్కర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా ఆ పిటిషన్ ను పటియాలా హౌజ్ కోర్టు కొట్టివేసింది. దాంతో ఆమె హైకోర్టును ఆశ్రయించారు.

## వ్యవసాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది



**ఏలూరులో రైతులకు ధాన్యం బకాయిల చెక్కుల పంపిణీ**
**రైతులకు రూ.1,674 కోట్ల ధాన్యం బకాయిలు పెట్టిన జగన్**
**ఇకనుంచి ధన్యాం కొనుగోళ్లు చేసిన 48 గంటల్లో చెల్లింపులు**
**ఏలూరులో రైతులకు బకాయి చెక్కులు అందచేసిన మంత్రి నాదెండ్ల**

**ఏలూరు,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్):**

వ్యవసాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఏలూరులో రైతులకు ధాన్యం బకాయిల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. ఏలూరు, అమలాపురంల్లో రైతులతో నేడు ఆయన సమావేశమయ్యారు.వైకాపా ప్రభుత్వ అరాచకంతో రాష్ట్రం ఆర్థికంగా చాలా వెనుకబడిందన్నారు. రూ.12 లక్షల కోట్ల అప్పులు చేశారని విమర్శించారు. గత ప్రభుత్వం రైతులకు రూ.1,674 కోట్ల ధాన్యం బకాయిలు ఉంచిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని విడుదల చేయాలని.. ఆమేరకు చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు చెప్పారు. కష్టకాలంలో ఉన్నా గత నెలలో రూ.వెయ్యి కోట్లు విడుదల చేశామని.. ఇప్పుడు మిగిలిన రూ.674 కోట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 35,374 మంది రైతుల ఖాతాల్లో రూ.472 కోట్లు వేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రైతులకు గోతాలు కూడా అందజేయలేదని విమర్శించారు. రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచి 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు వేస్తామని మంత్రి చెప్పారు. నష్టపోయిన కౌలు రైతులను ఆదుకుంటామన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఏమాత్రం వెనుకాడబోమని.. చివరి గింజ వరకూ కొంటామని చెప్పారు. జగన్ ప్రభుత్వ హయాంలో సివిల్ సప్లయిస్‌కు రైతులు ధాన్యం అమ్మారన్నారు. రైతులకు అప్పటి వైసీపీ సర్కారు నగదు చెల్లించలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 84 వేల 724 మంది రైతులకు 1,674 కోట్లు రూపాయలు బకాయిలను జగన్ ప్రభుత్వం పెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం మొదటి దశలో 1000 కోట్లను రైతులకు పంపిణీకి ఏర్పాటు చేసిందన్నారు. గత ప్రభుత్వం రైతులను సంక్షోభంలో నెట్టేసిందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు డబ్బులు కూడా చెల్లించలేదన్నారు. రూ. 40,500 కోట్ల రుణాలు సివిల్ సప్లై సంస్థ పేరు మీద గత ప్రభుత్వం రుణాలు తీసుకుందని వెల్లడించారు. గత ప్రభుత్వం ఆర్థికంగా చేసిన అరాచకాలకు బ్యాంకులు భయపడిపోయాయన్నారు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చాక తాము ఫోన్ చేస్తుంటే బ్యాంకర్లు ఫోన్లు ఎత్తడం మానేశారని మనోహర్ తెలిపారు. రైతులకు ఎక్కడా ఆర్థికంగా ఇబ్బంది పడకుండా, ఎటువంటి కష్టాలు లేకుండా పని చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గతంలో దళారులు స్వార్థంతో రైతులను ఇబ్బంది పెట్టారని.. వ్యాపారవేత్తలే కాదు.. రైతులు కూడా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చెయ్యాలని.. దానికి అనుగుణంగా చర్యలు చేపట్టామని మనోహర్ పేర్కొన్నారు. ÷ూబోయే రోజుల్లో రైతులకు ధాన్యం అమ్మిన సొమ్ము 48 గంటల్లో చెల్లిస్తామని మనోహర్ తెలిపారు. రైతులకు 50 శాతం సబ్సిడీతో టార్పాలిన్లు అందజేస్తామన్నారు. రైతులు మిల్లర్లకు, దళారులకు, వ్యాపారవేత్తలకు భయపడాల్సిన పని లేదన్నారు. గతంలో రైతులకు ఇబ్బందులు కలిగించడానికి ధాన్యం కొనుగోలులో మిల్లుల చుట్టూ తిప్పారన్నారు. కంప్యూటర్ ఇచ్చిన చీటీల వలనే అలా జరిగిందని వైసీపీ నేతలు చెప్పుకొచ్చారన్నారు. కానీ అవి కంప్యూటర్ చీటీలు కాదని.. మిమ్మల్ని ఇబ్బంది పెట్టడానికి వైసీపీ చేసిన కుట్ర అని పేర్కొన్నారు. బ్యాంకులకు పౌర సరఫరాల సంస్థ చెల్లించాల్సిన బకాయిల్లో మార్చి 30వ తేదీనాటికి 10 వేల కోట్ల బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతిగా ఉంటుందన్నారు. రైతులకు పంట బీమా ప్రీమియంను ఉచితంగా ప్రభుత్వమే చెల్లించేలా యోచన ఉందన్నారు.

## స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి: మంత్రి

**అమరావతి,ఆగస్ట్12(పీపుల్స్ మోటివేషన్):**

వచ్చే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌ను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సమీక్షలో శాప్ ఎండీ గిరీశా, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సాయంత్రం 4గంటలకు రవాణా, ఆర్టీసీతో పాటు క్రీడలపై సీఎం చంద్రబాబు సమీక్ష ఉన్నందున ఈ మేరకు కసరత్తు చేస్తున్నారు. సీఎం దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై అధికారులతో మంత్రి చర్చించారు. మహిళలకు ఉచిత ప్రయాణం అంశంపైనా సీఎం సమీక్షలో చర్చించే అవకాశం ఉంది. క్రీడాశాఖలో సమస్యలు సహా అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు ఈ సందర్భంగా ప్రజెంటేషన్ ఇచ్చారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## అలీభాయ్‌గా ప్రకాశ్ రాజ్ లాస్ట్ ఛాయిస్



ఆలస్యమైనా కొందరి కోసం కొన్ని పాత్రలు రాసి పెట్టి ఉంటాయి. అందులో ఎవరు నటించాలని ప్రయత్నించినా చివరకు చేరాల్సిన వారికే చేరతాయి. అలాంటి పాత్రే 'అలీభాయ్'. మహేశ్‌బాబు కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్‌బస్టర్ మూవీ 'పోకిరి'. ఈ సినిమాలో మహేశ్‌బాబు పాత్రకు ఎంత క్రేజ్ వచ్చిందో అలీభాయ్ పాత్రకు కూడా అంతే క్రేజ్ వచ్చింది. కనిపించేది కొద్దిసేపే అయినా ఆ పాత్ర ఉన్నంతసేపు స్క్రీన్ దడదడలాడిపోతుంది. తొలుత ఈ పాత్ర కోసం వేరే నటులను అనుకున్నారట దర్శకుడు పూరి జగన్నాథ్. నటీనటుల ఎంపిక జరుగుతున్న సమయంలో ప్రకాశ్‌రాజ్‌ను పిలిచి ఆషిశ్ విద్యార్థి చేసిన ఎస్సై పశుపతి పాత్ర ఇస్తానని చెప్పారట పూరి. అయితే, తనకు ఆ పాత్ర సెట్ కాదని సున్నితంగా తిరస్కరించారట. ఆ వెంటనే షాయాజీ షిండే చేసిన డీసీపీ సయ్యద్ పాత్ర ఆఫర్ చేసినా వద్దని చెప్పారట. మాటల సందర్భంలో 'వేరే ఊరి నుంచి వస్తాడు కదా! వాడెవడు' అని ప్రకాశ్‌రాజ్ అడిగితే 'అలీభాయ్.. అది కేవలం ఏడు రోజుల వేషం అంతే. అది నీకెందుకు' అని పూరి ప్రశ్నించారు. దీంతో 'హీరో ÷-లకైమాక్స్‌లో ఎవరితో ÷ట్ చేస్తాడు చెప్పు' అని ప్రకాశ్‌రాజ్ తిరిగి ప్రశ్నించడంతో ఆలోచనలో పడ్డ పూరి, చివరకు అలీభాయ్ పాత్రకు తీసుకున్నారు.ముమైత్‌ఖాన్ పాట జరుగుతున్న సమయంలో ప్రకాశ్‌రాజ్ సెట్‌లోకి అడుగుపెట్టారు. ఐదు రోజులు షూటింగ్ అయిన తర్వాత సడెన్‌గా పూరి జగన్నాథ్‌కు మరో ఆలోచన వచ్చింది. వెంటనే మరో ఎ÷-లోర్‌లో సెట్ వేయించి ప్రకాశ్‌రాజ్ పాత్ర కోసం కొత్త సన్నివేశాలను అప్పటికప్పుడు రాసుకొని, దాని నిడివి పెంచారు. 'గిల్లితే గిల్లించుకోవాలి' అంటూ ప్రకాశ్‌రాజ్ చెప్పే డైలాగ్‌లు, ÷-లకైమాక్స్‌లో మహేశ్ కొడితే అలీభాయ్ చెవులు కొద్దిసేపు పనిచేయకపోవడం వంటి సన్నివేశాలు బాగా పేలాయి.

## మళయాళ బ్యూటీల నటపథం

**పాత్ర చిన్నదైనా నటనకు సై**







మలయాళ చిత్రపరిశ్రమకు చెందిన పలువురు యువ హీరోయిన్లు తమిళ చిత్రాల్లో నటించేందుకు ఏమాత్రం వెనుకంజ వేయడం లేదు. హీరో, దర్శకుడు, నిర్మాత, నిర్మాణ సంస్థ, ఆ సినిమాలో నటించే సహ నటీనటులు ఎవరు? ఇలా ఏ ఒక్క అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, స్టోరీకి అధిక ప్రాధాన్యత నిస్తున్నారు. ఆ పాత్ర చిన్నదా? పెద్దదా? అనే విషయాన్ని కూడా వారు పట్టించుకోవడం లేదు. ఈ విషయంలో నిఖిలా విమల్, అన్నా బెన్, రజీషా విజయన్, పార్వతి తిరువోతులను ప్రధానంగా చెప్పుకోవచ్చు. 'వాళై' (÷ఎజీజీళిరజీతి) చిత్రంలో నటించిన నిఖిల, 'కొట్టుకాలి' మూవీలో నటించిన అన్నా బెన్, తంగలాన్ సినిమాతో పార్వతి అచ్చం గ్రామీణ మహిళలుగా మారి తమ నటనతో ప్రాణం పోస్తున్నారు. ఈ సినిమాలు విడుదలైన తర్వాత ఈ ముగ్గురు యువ హీరోయిన్లు తమ పాత్రల్లో జీవించారంటూ ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తారని ఆయా చిత్ర యూనిట్ సభ్యులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా తమిళ చిత్రపరిశ్రమలో ఇతర భాషలకు చెందిన హీరోయిన్లు ఆధిపత్యం చెలాయిస్తుంటారు. కోలీవుడ్ దర్శకులు సైతం అందానికి ప్రాధాన్యత ఇవ్వకుండా నటీనటుల ప్రతిభకు పెద్దపీట వేసి హీరోయిన్లను ఎంపిక చేస్తుంటారు. ఆ కోవలోనే మాలీవుడ్‌కు చెందిన యువ కథానాయికలకు దర్శకులు అవకాశాలు ఇస్తున్నారనే టాక్ వినిపిస్తుంది. అలా వచ్చిన అవకాశాన్ని కూడా ఈ యువ హీరోయిన్లు సద్వినియోగం చేసుకుంటూ సినీ రంగంలో స్థిరపడిపోతున్నారు.

## రజనీకాంత్‌తో నటించడం అంటే..జ్వరం వచ్చేసింది

**వేట్టయ్యన్ హీరోయిన్ దుషార విజయన్**

సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా దర్శకుడు టీజే జ్ఞానవేల్ రూపొందిస్తున్న 'వేట్టయ్యన్'లో యువ నటి దుషార విజయన్ ఛాన్స్ దక్కించుకుంది. ఇటీవలే సినిమాలో తన పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేసుకోగా డబ్బింగ్ కూడా పూర్తి చేసింది. ఈ అవకాశంపై ఆమె స్పందించింది. తాజాగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ అ షూటింగ్ సమయంలో జరిగిన తన అనుభవాలను పంచుకుంది. 'వేట్టయ్యన్' చిత్రంలో తలైవర్‌తో కలిసి నటించాననే గర్వంతో పాటు భయం ఏర్పడింది. షూటింగ్‌కు ముందు రోజు ఏకంగా జ్వరమే వచ్చింది. ఆయనతో కలిసి నటించే సమయంలో ఒక వైపు జ్వరం, మరోవైపు ముచ్చెమటలు పట్టాయని తెలిపింది. పట్టరాని సంతోషం.. మరోవైపు భయం, ఆందోళన. ఈ రెండింటిని ఏక కాలంలో అనుభవించాను. అలాంటి మానసికస్థితిలో రజనీతో కలిసి నటించాను. ఇది ఒక కలగానే ఉంది. అలాగే, ఫహద్ ఫాజిల్‌తో కలిసి 'వేట్టయ్యన్' కోసం కలిసి చేయడం కూడా గొప్ప అనుభూతిగా ఫీలవుతున్నాను. అందుకే 'రాయన్' తరహాలోనే 'వేట్టయ్యన్' మూవీ కూడా నా కెరీర్‌లో నిలిచిపోతుంది' అని పేర్కొన్నారు. 'బోదై ఏరి బుద్ధి మారి' చిత్రం ద్వారా 2019లో చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టింది నటి దుషారా విజయన్. ఆ తరువాత పా.రంజిత్ దర్శకత్వం వహించిన 'సార్పట్టా పరంబరై' చిత్రంతో నటిగా మంచి పేరు తెచ్చుకోవడంతో అవకాశాలు వరుస కట్టాయి. అలాగే 'నక్షత్రం నగర్గిరదు', 'కళువేత్తి మూర్కన్', 'అనీతి' వంటి చిత్రాల్లో నటించింది ఇటీవలే ధనుష్ హీరోగా వచ్చిన 'రాయన్' చిత్రంలో కీలక పాత్ర పోషించింది. ప్రస్తుతం రజనీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న 'వేట్టైయాన్' లో, విక్రమ్ 'వీర ధీర శూరన్' చిత్రంలోనూ నటిస్తోంది.



## నిర్మాత నీహారికకు మహేశ్‌బాబు అభినందనలు

**త్వరలోనే కమిటీ కుర్రోళ్లు సినిమా చూస్తానని హామీ**

ఇటీవల థియేటర్లలో విడుదలై మంచి పాజిటివ్ టాక్ తెచ్చుకున్న చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'మౌత్ టాక్ బాగా వస్తుండడంతో బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లను రాబట్టుకుంటోంది. మంచి ఫ్యామిలీ స్టోరీతో కుటుంబ ప్రేక్షకులను, యవతను బాగా ఆకట్టుకున్న ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుని వీలేజ్ హ్యాపీడేస్ అనే పేరును సంపాదించుకోవడం విశేషం. మెగా డాటర్ నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై ఈ చిత్రం రూపొందగా యదు వంశీ దర్శకత్వం చేశారు. విడుదలైన ప్రతి చోటా సినిమాకు ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలతో పాటు సినీ సెలబ్రిటీల అప్రిషియేషన్స్ కూడా అందుకుంటోంది. తాజాగా సూపర్ స్టార్ మహేష్ 'కమిటీ కుర్రోళ్ళు' చిత్ర యూనిట్‌ను సోషల్ మీడియా ద్వారా అభినందించారు. 'కమిటీ కుర్రోళ్ళు' సినిమాకు సంబంధించి మంచి విషయాలు విన్నాను. తొలి చిత్రంతో నిర్మాతగా సక్సెస్‌గా సాధించిన నిహారిక కొణిదెలకు అభినందనలు. సినిమాలో సక్సెస్‌లో భాగమైన చిత్ర యూనిట్‌కు అభినందనలు. సినిమాను త్వరలోనే చూస్తాను' అంటూ మహేష్ తెలియజేశారు.కమిటీ కుర్రోళ్ళు' చిత్రంలో సీనియర్ నటీనటులతో పాటు 11 మంది హీరోలు, నలుగురు హీరోయిన్స్‌ను తెలుగు సినిమాకు పరిచయం చేస్తూ మేకర్స్ చేసిన ఈ ప్రయత్నాన్ని అభినందిస్తూ ప్రేక్షకులు సినిమాను ఆదరించారని ..రానున్న రోజుల్లో కలెక్షన్స్ మరింత పెరుగుతాయని ట్రేడ్ వర్గాలంటున్నాయి.

## స్త్రీ-2 అడ్వాన్స్ బుకింగ్స్‌లో రికార్డు

స్టార్ హీరోల సినిమాలను మించి అంచనాలు రాజ్‌కుమార్ రావు, శ్రద్ధా కపూర్ జంటగా అమర్‌కౌశిక్ తెరకెక్కించిన కామెడీ హారర్ చిత్రం 'స్త్రీ 2'. ఆగస్టు 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పుడు దీనికి సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం బాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. హిందీలో అడ్వాన్స్ బుకింగ్స్‌లో స్టార్ హీరోల సినిమాలను దాటేసింది. తాజాగా 'స్త్రీ 2' సినిమాకు అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా.. బాలీవుడ్‌లో 'ఫైటర్', 'కల్కి 2898 ఏడీ'ల అడ్వాన్స్ బుకింగ్స్‌ల కలెక్షన్లను అది దాటేసింది. ఇప్పటివరకు రూ.20 కోట్లకు పైగా వచ్చినట్లు చిత్రబృందం పేర్కొంది. ఇదిలాగే కొనసాగితే.. తొలిరోజు కలెక్షన్లు కూడా ఈ సినిమాలను దాటేయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. బాలీవుడ్‌లో ఆగస్టు 15న విడుదల కానున్న చిత్రాలన్నిటి అడ్వాన్స్ బుకింగ్స్ కంటే 'స్త్రీ 2'కే ఎక్కువ రావడం విశేషం. 'స్త్రీ 2' విషయానికొస్తే.. ఒకవైపు భయపెడుతూనే మరోవైపు నవ్వుల్లో ముంచెత్తేవిధంగా తెరకెక్కించారు. 2018లో వచ్చిన 'స్త్రీ' మూవీకి ఇది సీక్వెల్. ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకురానుంది. అయితే ఇటీవల విడుదలైన మూవీ ట్రైలర్ సినీప్రియుల్ని ఎంతగానో ఆకట్టుకుంది. దీనితో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు పెరిగాయి. చిత్రబృందం అభిమానుల కోసం ఆగస్టు 14న ప్రత్యేక ప్రివ్యూ షోలను ప్రదర్శిస్తున్నట్లు వెల్లడించింది.




Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com